1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

శ్రీరాంనగర్ కాలనీ-1 ముఖద్వారం ప్రారంభం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ జిల్లాకేంద్రంలో 18వ వార్డు పానగల్ రోడ్డు శ్రీరామ్‌నగర్‌లో ఫేస్‌వన్ ముఖ ద్వారాన్ని మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ప్రార ంభించి మాట్లాడారు. కాలనీ అభివృద్ధి, ఇతర మౌలికస దుపా యాలు అందించ డంలో ముందుం టామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ముగింపు సందర్భంగా భోగి రోజున గోదా రంగనాథస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు.భక్తులంతా పుష్పమాల కైంకర్యంలో పాల్గొని స్వామివారికి ఒడిబియ్యం పట్టు వస్త్రాలను సమర్పించారు. వేదబ్రాహ్మణుల చేత ఘనంగా కల్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మెన్ మేడవరపు కిషన్‌రావు, కందిమల్ల లక్ష్మారెడ్డి, నాగులంచ వెంకటేశ్వరరావు మేడవరపు అశోక్‌రావు, పానుగోటి జలంధర్‌రావు, యానాల శ్రీనివాసరెడ్డి, మంగినపల్లి వెంకటయ్య, నర్సింగ్ సోమేశ్వర్, వనం చంద్రరావు, ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, మలిగిరెడ్డి రంగారెడ్డి, కోటగిరి రాధాకృష్ణ, పుట్ట సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

సమాజ మార్పు కోసం మహిళలు పోరాటాల్లోకి రావాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్‌హాశం**

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమాజ మార్పు కోసం మహిళలు పోరాటాల్లోకి రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం అన్నారు. సోమవారం 11వ వార్డు కతాలగూడెం కమ్యూనిటీ హాల్ దగ్గర మామిళ్ళగూడెం మాజీ సర్పంచ్ పనస కాశమ్మ -సత్తయ్యల జ్ఞాపకార్థం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్‌హాశం మాట్లాడుతూ మహిళలు ఒకప్పుడు వంటింటికే పరిమితమైన వారు నేడు అనేక రంగాలలో ముందు బాగానే ఉంటున్నారన్నారు.సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ప్రతి మహిళా ప్రశ్నించిన రోజునే సమాజం పురోగతికి చెందుతుందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో మహిళలు ఎందులో తక్కువ కాదని నిరూపించాల్సిన అవసరం



ఉందన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించినప్పుడే మహిళలకు సరైన గౌరవం దక్కుతుందన్నారు.ఇండ్లు లేని పేదలు అనేకమంది ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు జరపాలని లేనియెడల సిపిఎం పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి దూదిమెట్ల కళ్యాణి ,రెండవ బహుమతి రేవల్లి కావేరి, మూడవ బహుమతి ముడిగా ఆరాధ్య లు పొందారు. సిపిఎం 11వ వార్డు శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, ఉట్కూరు మధుసూదన్‌రెడ్డి, గుండాల నరేష్, భూతం అరుణకుమారి, పనస యాదగిరి పనస దేవేందర్, శాఖ సభ్యులు దండంపల్లి యాదయ్య మారయ్య పామనగుండ్ల రాజు, దండంపల్లి లక్ష్మణ్, పాలకూరి శ్రావణ్‌కుమార్, వడ్డే ధనమ్మ పామనగుండ్ల కలమ్మ, అంగన్వాడీ టీచర్ రమాదేవి ఆర్ పి మమత అవురేండ్ల కాశయ్య పాల్గొన్నారు.

ఐద్వా అద్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-చిట్యాల

క్రీడా పోటీలు, యువతలో, మహిళల్లో మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అవిశెట్టి శంకరయ్య అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం నాడు చిట్యాల మండల కేంద్రంలో బొడ్రాయి బజార్(శివాజీ నగర్)సీపీఐ(ఎం) కార్యాలయం(సంతోష్ నగర్)లలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, మహిళా (ఐద్వా) సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు వారు బహుమతులు అందజేశారు. భోగి పండుగ రోజున ముగ్గుల పోటీలు నిర్వహించే యువజన, విద్యార్థి, మహిళా సంఘాల ప్రతినిధులను వారు అభినందించారు. ముగ్గుల పోటీలలో గెలు పొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి



బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, సీపీఐ(ఎం) మండల నాయకులు జిట్ట స్వామి, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ, మేడి సుగుణమ్మ,కడకంచి అండాలు, ఐతరాజు యాదయ్య, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు వడ్డగాని మహేష్ ,జిట్టరమేష్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు జి. సురేష్ ,దినేష్, సిఐటియు నాయకులు కొంపెల్లి రమేష్, జ్యోతి, రమాదేవి, నీలమ్మ పాల్గొన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

- **బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్రాంతి పండుగ కానుకగా ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్ పేరుతో కామారెడ్డిలో పెద్ద ఎత్తున బీసీల సభ నిర్వహించి బీసీలకు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని చెప్పి వాగ్దానాలు ఇచ్చిందని వెంటనే సంక్రాంతి కానుకగా బీసీ ప్రజలకు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించాలని అన్నారు. బీసీల కులాల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి బీసీ కుటుంబానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.5 లక్షల రుణం మంజూరు చేయాలని అంతేకా కుండా ప్రభుత్వం సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ సందర్భంగా జాజుల పేర్కొనారు.

సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు మృతి

నవతెలంగాన-చిట్యాల



సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు పెందోట అమ్మాయమ్మ (93)అనారోగ్య కారణాలు చేత మరణించడం పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన అమ్మాయమ్మ మృతదేహంపై సోమవారం పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆమె కడవరకు ఎర్రజెండా అభిమానిగా ఉన్నారని కొనియాడారు. ఆమె మరణం పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని తెలిపారు.వారి కుటుంబసభ్యులను ఈ సందర్భంగా ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల నాయకులు కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, గ్రామ మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య, నాయకులు కల్లూరి లక్ష్మయ్య, ఐతరాజు అంజయ్య, పోలోజు ఈశ్వరాచారి, చిర్రబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మంది స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని పులిమేడు ఆశ్రమం ప్రధాన గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్ప స్వామి దర్శన యాత్ర కార్యక్రమంలో శబరి ఎక్స్ప్రెస్ లో అయ్యప్ప మాలహధారణ స్వాములకు, రైలు ప్రయాణికులకు అందరికీ సుమారు 1000 ఒక వెయ్యి మందికి రైలులో అల్పాహారం, మహా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కౌన్సిలర్ దేశపు శేఖర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మేము శబరి యాత్ర చేస్తున్నామని గత పది సంవత్సరాలుగా మన సంఘసంస్కర్త ప్రజా సేవకుడు స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకుని పులిమేడు ఆశ్రమ స్వాములం బస్సులో శబరి యాత్రకు వెళ్ళినప్పుడు వివిధ పుణ్యక్షేత్రాలలో అన్నదాన కార్యక్రమం, వస్త్రదాన కార్యక్రమాలను నిర్వహించే వాళ్ళమని అదేవిధంగా రైలులో ప్రయాణం చేసినప్పుడు రైలులోని ప్రయాణికుల అందరికీ అల్పాహారం మరియు అన్నప్రసాదాన్ని అందిస్తున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా బిఎల్ఆర్ బ్రదర్స్ వారి సహకారంతో రైలులో దాదాపుగా వెయ్యి మందికి అల్పాహారం అన్న



ప్రసాదం పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అదేవిధంగా మా పులిమేడు ఆశ్రమ స్వాములందరూ శాసనసభ్యులు బిఎల్ఆర్ ఆదర్శంగా తీసుకుని ఒక మాలవేసిన సమయంలోనే కాకుండా ఎప్పుడూ వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి 27వ వార్డు ఇంచార్జ్ గొట్టిముక్కల లక్ష్మణ్, దేశిడి కిషోర్ రెడ్డి, రంగారావు, డప్పు శ్రీనివాస్, కుప్పాల శ్రీనివాస్, తాళ్ల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, మందడి రవీందర్ రెడ్డి, రామారావు, రాజా, శ్యామ్ సుందర్ రెడ్డి, ఓరుగంటి శివ, యాదిరెడ్డి, రమేష్‌గౌడ్ కొండల్ నరేందర్‌పాల్గొన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో సగభాగం కల్పించాలి

- **రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి**

నవతెలంగాణ-హాలియా

సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు అన్ని రంగాల్లో సగభాగం వాటా కల్పించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. హాలియాలో నాలుగో వార్డులో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరిగిన యాం త్రికరణతో పేద బడుగు బలహీన వర్గాల మహిళలకు ఉపాధి లేక వీధిన పడుతున్నారని మున్సిపాలిటీ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీలు వర్తింపచేయాలనే డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐక్యతను పెంపొందించే రంగవల్లి కా



ర్యక్రమాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన దాతలు బ్రహ్మచారి రమేష్ వీరారెడ్డి వెంకట్రెడ్డి వెంకటేష్ తది తరులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ రైతు సంఘ నాయకులు ఆవుల రామ్ రెడ్డి రేబెల్లి వెంకటేశ్వర్లు కారంపూడి ధనమ్మ పొదిలి వెంకన్న కాట్నం వెంకన్న రెడ్డిమల్లె సురేష్ విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

నవతెలంగాణ-చండూరు



గట్టుప్పల మండలంలోని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ తేరట్‌పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడోత్సవాలలో భాగంగా వాలీబాల్ పోటీలను డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ,ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి,తేరట్‌పల్లి మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ఆచ్చిన శ్రీను, ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు కట్ట శ్రీను, పబ్బు మారయ్య, వల్లూరు శ్రీశైలం, పగిళ్ల శ్రీశైలం, గిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సోమవారం రోజు భోగి పండుగ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్యయాదవ్ తన ఇంటి వద్ద గంగిరెద్దులను ఆడించి విన్యాసం చేయించిన గంగిరెద్దుల వారిని సన్మానం చేసి తగిన పారితోషికం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవంతుని దయవల్ల ఈ సంవత్సరం అందరికీ మేలు జరగాలని కోరారు.

రాయల్ జాతీయ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్న పల్లె కిషోర్‌కుమార్

నవతెలంగాణ-నిడమనూరు

స్వామి వివేకానంద జయంతిని పుర స్కరించుకొని వివిధ రంగాల్లో సేవలను అందిస్తున్న కళాకారులకు సామజిక వేత్తలకు ప్రతి ఏడాది నిర్వహించే జాతీయ ప్రతిభ పురస్కారాలకు మండలం లోని తుమ్మడం గ్రామానికి చెందిన పల్లె కిషోర్‌కుమార్ ఎంపికయ్యారు. ఈనెల12న కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ ప్యాలెస్ లో నిర్వహించిన జాతీయ స్థాయి స్వామి వివేకానంద 162వ జయంతిని పుర స్కరించుకొని ఇన్స్పైర్ జాతీయ ప్రతిభ అవార్డు 2024 ఏడాదికి గాను జనయేత్రి ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ ఉద్యోగ నిర్వహణ తోపాటు సామాజికవేత్తగా బలహీన వర్గాలకు చేస్తున్న సేవలను గుర్తించి ఆయన్ను తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక చేశారు. మైసూర్ పార్లమెంట్ సభ్యులు యదువీర్ క్రిష్ణదత్త చామరాజా వడియార్ జీ చేతుల మీదగా ప్రశంసాపత్రంతో పాటు అవార్డు ను అందుకున్నట్లు



పల్లె కిషోర్ కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు. తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కాగా పల్లె కిషోర్‌కుమార్ సూర్యాపేట జిల్లాకేంద్రంలో అర్మడ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్నారు. తమ గ్రామ వాస్తవ్యులు స్వామి వివేకానంద జాతీయ ప్రతిభా పురస్కారం అం దుకోవడం పట్ల కుటుంబసభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్న లయన్స్ క్లబ్

నవతెలంగాణ-శాలిగౌరారం

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని నల్గొండ ఖమ్మం ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్-2 కేవి ప్రసాద్ అన్నారు.శాలిగౌరారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎస్ఎల్ఎన్ స్వామి షాపింగ్ మాల్ సహకారంతో మండల స్థాయిలో జరిగిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథి గా కేవీ ప్రసాద్ పాల్గొని మహిళా విజేతలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు కు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి వారికి కుట్టు మిషన్‌లను అందజేసి ఉపాధి కలిపిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ, సంక్రాంతి పండుగలకు పోటీలు నిర్వహించి బహు మతులు అందజేస్తు న్నా మన్నారు. ప్రపంచం లోనే 220 దేశాల్లో లయన్స్ క్లబ్ ద్వారా కోట్లాది మందికి సేవలు అందిస్తూమన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ సేవలు అందిచడంలో అగ్రగ్రామికి ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కోడే సతీష్, ఎస్ఎల్ ఎన్ స్వామి షాపింగ్ మాల్ ఎండీ గట్టు శ్యామ్ సుందర్,పాస్ట్ జోన్ చైర్మెన్ యర్ర శంభులింగారెడ్డి, చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కార్యదర్శి మారోజు వెంకటాచారి, కోశాధికారి వడ్లకొండ భిక్షం, సభ్యులు దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, గుండ్ల రామ్మూర్తి, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'మెల్విన్ జోన్స్ ఆశయాలను సాధిస్తాం'

నవతెలంగాణ-మిర్యాలగూడ



మెల్విన్ జోన్స్ 146 జయంతి సందర్భంగా స్థానిక లేబర్ అడ్డా వద్ద కూలీలకు, కార్మికులకు అల్పాహారం, దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక రంగాచార్యులు, రంగ నాయకమ్మ కంటి ఆసుపత్రిలో సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా లైన్స్ మెయిన్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎనగడ్ల లింగయ్య, జూలకంటి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలలో 14 లక్షల సభ్యత్వం కలిగి ఉన్న లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాల చేస్తుందని చెప్పారు. దేశంలో 2 లక్షల మంది సభ్యత్వంతో 6 వేల క్లబ్ లతో అనేక సేవా కార్యక్రమంలో చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు అన్నదానం ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన ఫర్నిచర్, పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ, వృద్ధాశ్రమంలో పేద వృద్ధులకు అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతో మంది పేదలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో వేలాదిమంది పేదలకు కంటి ఆపరేషన్ నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా క్లబ్ పనిచేస్తుందని ముఖ్యంగా జోన్స్ ఆశలను సాధిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ మెయిన్ క్లబ్ కోశాధికారి బి ఎం నాయుడు, కంటి ఆసుపత్రి కార్యదర్శి ముక్కుపాటి వెంకటేశ్వరరావు, జె.రాజు, సభ్యులు పాశం రవీందర్ రెడ్డి, అనంతరెడ్డి, గుండ రామారావు, పాశం మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ గా సైదులు ఎన్నిక

నవతెలంగాణ-శాలిగౌరారం



డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన బట్ట సైదులును ఎంపిక చేసినట్టు ఆ సంఘం తుంగతుర్తి డివిజన్ మాజీ అధ్యక్షులు చలకాని మల్లయ్య సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ తనను ఎన్నిక చేసిన నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని యువతను ఏకం చేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమల వైపు మళ్లీస్తూ ఈ మండల ప్రజాతంత్ర ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే నివాసంలో భోగి వేడుకలు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో సోమవారం తెల్లవారుజామున భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ భోగి వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబ సభ్యులు పాల్గొని గంగిరెద్దుల విన్యాసాలను తిలకించారు. అనంతరం మండలంలోని పాలెం గ్రామంలో నిర్వహించిన శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా భోగి వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో సోమవారం భోగీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగి ముగ్గుల శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల బోగీ పండుగ ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. పట్టణం నుంచి పల్లెకు చేరిన వారంతా వేకువజామునే లేచి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో సందడి చేస్తున్నారు. నియోజకవర్గం లో పండుగ సందడి కనిపిస్తోంది.పెద్దవూర మండలం లో పెద్దవూర, పులిచర్ల, వెల్మగూడెం, చలకుర్తి, పర్వేదుల, గ్రామాల్లో, గిరిజన తండాలలో సంప్రదాయ పద్ధతిలో బోగి వేడుకలు జరుపుకున్నారు. ఇంటి ముంగిల్లలో రకరకాల రంగవల్లులతో ముగ్గులు వేసి ఆడపడచులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వాములకు అల్పాహారం, అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని పులిమేడు ఆశ్రమం ప్రధానగురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్పస్వామి దర్శనయాత్రకు వెళ్తున్నశబరి ఎక్స్‌ప్రెస్‌లో అయప్ప మాలధారణ స్వాములకు, రైలు ప్రయాణీకులకు అల్పాహారం, మహా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా దేశిడి శేఖర్‌రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ 30ఏండ్లుగా తాము శబరియాత్ర చేస్తున్నామని, స్వాములకు అన్నదానం, వస్త్రదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోదాల జానకిరాంరెడ్డి, గొట్టిముక్కల లక్ష్మణ్ దేశిడికిశోర్‌రెడ్డి, రంగారావు, శ్రీనివాస్, తాళ్ల వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామారావు, రాజా శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఓరుగంటి శివ, సైదిరెడ్డి, యాదిరెడ్డి, రమేష్‌గౌడ్, కొండలు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద 162వ జయంతి

నవతెలంగాణ-చండూరు



స్థానిక మున్సిపల్ కేంద్రంలో ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు ముదిగొండ ఆం జనేయులు, పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను హైందవ సంఘటితశక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నేపర్తి యాదగిరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, యువమోర్చా జిల్లా నాయకులు సోమశంకర్, జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్, సామవెంకట్‌రెడ్డి, వేముల పవన్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంబురాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఐదో వార్డులో ఘనంగా భోగి సంబరాలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించుకున్నారు.20 ఏండ్ల నుండి కుడిపూడి సత్యనారాయణ సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భోగి పండుగ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ హీరే కారరమేష్ జి ముఖ్యఅతిథిగా పాల్గొని నందికొండ మున్సిపాలిటీ ప్రజలకు పార్టీ శ్రేణులకు, వార్డు సభ్యులకు అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరు కూడా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు .ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు పత్తి రాంబాబు, ప్రెస్ శ్రీను, అనంతుల శంకరయ్య, చిట్టిబాబు, కిరణ్ ,హేమంత్ ,సీపీఐ నాయకులు నాగార్జున ,మంజుల జనార్దన్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, సూర్యాపేట సీడీపీఓ కే .సాయి గీత తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేత

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గోపగోని యాదయ్య కు పద్దెనిమిది వేలు, నూతి వెంకన్నకు ఇరవై నాలుగు వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్యం ఖర్చు నిమిత్తం సోమవారం చెక్కులను చిట్యాల మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకటేశం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి,ఏర్పుల నరసింహ, ఓర్సు శ్రీను, కురు యాదయ్య, ఈరటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రజలకు హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డీ భోగి, సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని అన్నారు. పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. ప్రజలు శాంతి, సహనం, ఓర్పుతో మెలగాలని నియోజకవర్గం ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు.



రావుల దిబ్బయ్యకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన రావుల దిబ్బయ్య అనే గీత కార్మికుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు వెంటనే కుటుంబానికి మంజూరు చేసిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కానా స్థానిక ప్రతినిధి బల్లూరి వెంకన్న చౌగాని సీతారాములు చేతుల మీదుగా బాధితుడు రావుల దిబ్బ య్యకు సోమవారం అంద చే శారు. కార్య క్రమంలో దోర్నెపల్లి లింగయ్య, ఈదయ్య, అయిల వెంకన్న, పోతునూరి శంకర్, రావుల రామకృష్ణ ఉన్నారు.



కల్యాణమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని షాపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన కమలాద్రి లక్ష్మీ నర్సింహా స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దూదిమట్లసత్తయ్య యాదవ్, సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు


- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఒక పట్టణంలో జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు.ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆందరు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడుతు ప్రయాణాలు చేయాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మెన్



నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు, ప్రజలకు మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన వరి సన్నధాన్యానికి బోనస్ అందించడం తోపాటు నిరంతర విద్యుత్ సాగునీటి సదుపాయాన్ని కల్పిస్తూ పాడిపంటల అభివృద్ధి కోసం నిరంతరం చేస్తున్నారని వారు తెలిపారు. ఈ సంవత్సరం రైతులకు అధిక దిగుబడిగా పంటలు పండి రైతులకు కుటుంబాలలో సుఖసంతోషాలతో వెలుగుల నింపాలని కోరుతున్నానని తెలిపారు.

భోగి మంటలు.. ముగ్గుల పందిరిగా మారిన వీధులు

- శ్రీ గోదాదేవి శ్రీనివాస కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, టూరిజం శాఖ చైర్మెన్ రమేష్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి వేణారెడ్డి
- శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ సందర్భంగా సంబరాలు జిల్లాలో అంబరాన్నంటుతున్నాయి. సోమవారం తెల్లవారు జామున భోగి మంటలతో సందడి మొదలైంది. నారదాస్ కీర్తనతో వేకువ జామున మేల్కొన్న మహిళలు ఇంటి ముంగిట అందమైన రంగవల్లులతో ముగ్గులు వేశారు. ప్రధానంగా ముగ్గులు మధ్యన గొబ్బెమ్మలను ఉంచి వాటిలో రేగి పండ్లు పెట్టి వాటిల్లో వివిధ రకాల పువ్వులు, పండ్లను వేసి ముగ్గులకు వన్నె తెచ్చారు. ప్రధానంగా వేకువ జామున డూడూ బసవన్నల విన్యాసాలు, గొబ్బెమ్మలు, భోగిపండ్లు, బొమ్మల కొలువులు, పిండి వంటల ఘుమఘుమలు, యువత, పిల్లల కేరింతల మధ్య న రెపరెపలాడిన గాలిపటాలు తదితర కార్యక్రమాలతో ఆచారాలతో జిల్లాలోని పలు ప్రాంతాలలో సంక్రాంతి సంబరాలు జోరందుకున్నాయి. ఈ క్రమంలో ఏ వీధిలో ఎటువైపు చూసినా కూడా వీధులన్నీ రకరకాల ముగ్గులతో అలంకరణలతో ముగ్గుల పందిరిగా దర్శనమిచ్చాయి. అదేవిధంగా బంధువుల రాకతో పలు ఇండ్లు సందడిగా మారాయి. ఏ వీధిలో చూసినా బంధువులు, కుటుంబ సభ్యుల కేరింతలతో సంక్రాంతి సంబరాలు కనిపించాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో, వీధులలో, ఇండ్లలో నిల్వ ఉన్న , పనికిరాని వస్తువులను వీధిలోకి తీసుకొచ్చి వాటిని భోగి మంటలో రగిల్చారు. అదేవిధంగా పలువురు ప్రజాప్రతినిధులు తమ తమ వార్డుల్లో భోగి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా 45 వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేతుల మీదుగా ప్రాంభింపజెయించారు.అదేవిధంగా పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగిమంటలు కార్యక్రమానికి ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి లు హాజరై భోగి మంటలు ప్రారంభించి మాట్లాడారు. కాగా పలు ప్రాంతాల్లో,ఇంటి డాబాలపైన,విధుల్లో యువత, మహిళలు, చిన్నారులు పతంగులను ఎగరవేశారు. అదేవిధంగా పట్టణంలో పలు ప్రాంతాల్లో డూడూ బసవన్నల తో నిర్వహించిన పాట, ఆట ప్రజలను



అలరించింది. ఈ సందర్భంగా భోగి మంటల వద్ద మహిళలతో పాటు యువత డీజే పాటలు చప్పుళ్ల మధ్య వేసిన నృత్యాలు అలరించాయి. అదేవిధంగా పట్టణంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇది గాక గాలిపటాల షాపులన్నీ యువతతో నిండిపోయాయి. ప్రధానంగా వీధులలో గాలిపటాలు ఎగరేసేందుకు పెద్దలతో పాటు పిల్లలు కూడా



పోటీ పడ్డారు. వీధులన్నీ కూడా ముగ్గులతో ముత్యాల పందిరిలుగా మారాయి.ఈ క్రమంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ గోదాదేవి శ్రీనివాస కల్యాణంలో ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ఆయన సతీమణి సునీత దంపతులు,టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, లావణ్య దంపతులు, కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి దంపతులు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో వారు కళ్యాణ మహోత్సవానికి పట్టు బట్టలు, తలంబ్రాలు సంప్రదాయబద్ధంగా వాళ్ళ ఇంటి నుండి తలపై పెట్టుకొని దేవాలయం వరకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. గోదా శ్రీనివాస కళ్యాణోత్సవం జరిపించారు.ఆభరణాలు పుష్పమాలతో విశేషంగాలంకరించి గోదాదేవి శ్రీ శ్రీనివాస స్వామి వారికి కంకణాలు కట్టి వేదమంత్రాలతో శాస్త్రవేత్తంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ అనంతరం అర్చకులు శ్రీ గోదాదేవి రచించిన అది పాశురాలను పాటిస్తూ వారనమాయిరం కదులు నిర్వహించారు. చివరగా నివేదన మంగళహారతితో కళ్యాణ వేడుక ముగిసింది.ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి,దామోదర్ రెడ్డి,రమేశ్రెడ్డి,వేనారెడ్డి లు మాట్లాడుతూ సంక్రాంతి పండగ అందరి జీవితాలలో సుఖ సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ సంవత్సరం ప్రత్యేకంగా రైతులకు మేలు జరగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో శ్రీ కళాంజలి నృత్యం, పేరిణి నిలయం బృందం తదితరులు చేసిన దాండియా నృత్యం అలరించింది.

ఘనంగా భోగి వేడుకలు

నవతెలంగాణ-చివ్వెంల



సంక్రాంతి సందర్భంగా గ్రామ ప్రజలను ఒక దగ్గర చేర్చి ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించడం శుభచూచకమని పీసీసీ సభ్యులు, పబ్లిక్కో క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. మండలంలోని చందుపట్ల గ్రామంలో నిర్వహించిన ముగ్గులపోటీలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలు తండాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. భోగి సందర్భంగా తెల్లవారుజామున భోగి మంటలు, అందమైన రంగవల్లులతో గ్రామాలు కళ కళ లాడాయి. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. చందుపట్ల గ్రామంలో గ్రామపంచాయితీ ఆవరణలో గాయం మంగతాయమ్మ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ముగ్గులపోటీల్లో జబర్దస్త్ యాక్టర్ జూనియర్ కేఏ పాల్ రాము పాల్గొని మిమిక్రీతో గ్రామస్తులను ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు గాయం చంద్ర శేఖర్ రెడ్డి కమిటీ సభ్యులు అభినయ్, అంజాద్ అలీ, ఏడుకొండలు, సైదులు, హరికృష్ణ, వెంకన్న, యల్లయ్య, పెద్ద వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం, స్నేహభావం

నవతెలంగాణ-నూతనకల్



క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం కందాల శంకర్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, మతసామరస్యానికి, కుల అంతరాలకు రూపుమాపడానికి, దోహదపడతాయని పేర్కొన్నారు. నేటి యువత చెడు దారిలో ప్రయాణించకుండా మత్తు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా సాంస్కృతి సాంప్రదాయకంగా గత 50 సంవత్సరాల నుండి డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడలలో గ్రామ యువత పాల్గొనడం అభినందనీయమన్నారు. అంతకుముందు ఎస్ఎఫ్ఐ జెండాను పంతం శ్యామ్ డివైఎఫ్ఐ జెండాను పులుసు శ్రావణ్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట నాయకులు బత్తుల సుధాకర్ మండల నాయకులు అంజిపెల్లి లక్ష్మయ్య ,బొజ్జ శ్రీనివాస్ ,తొట్ల లింగయ్య, శాఖా కార్యదర్శులు కూసు సైదులు, బత్తుల తిరుమలేశు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి యువజన సంఘ నాయకులు బాణాల శివారెడ్డి రాంబాబు తొట్ల హరీష్ పంతం సురేష పులుసు శ్రావణ్, పెద్దింటి వినయ్ రెడ్డి, శ్రీరామ్, మహేష్, పంతం శ్యామ్, ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ పులుసు శ్రావణ్, డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ పంతం సురేష్ ఆవిష్కరించారు.

ఘనంగా గోదావరి కల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి మహా క్షేత్రంలో సోమవారం గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తిరుప్పావై సేవా కాలము,ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. కల్యాణం సీతరాజు, పనికుమార్, సతీష్, కొండల, స్వామి, ఎస్ సైదయ్య శ్రీరామ్, చౌదరిరెడ్డి, ప్రవీణ్ దంపతులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయకుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పాల్గొన్నారు.



ఘనంగా భోగి వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలో మాజి ఎంపిటిసి పన్నాల రమ మల్లారెడ్డి ఆధ్వర్యంలో భోగి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం ఉన్న కష్టనష్టాలను , పాడైపోయిన వస్తువులను సంస్కృతి పరంగా నిర్వహించే భోగిమంటలో వేసి మర్చిపోయి సంక్రాంతి నుండి నూతన ఆలోచనతో కుటుంబ అభివృద్ధి కోసం పనిచేస్తూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు సాబాది వాసుదేవరెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు.



కన్నులపండువగా గోదా రంగనాథ స్వామి కల్యాణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా విష్ణు సహస్ర నామార్చన గోదా అష్టోత్తరం రామానుజ అష్టోత్తరం తిరుప్పావై సేవా కాలం మంగళ శాసనం పల్లకి సేవ వటి కార్యక్రమాలు భక్తజన సందోహాల మధ్య ఘనంగా నిర్వహించారు ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చారు ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి స్థానాచార్యులు జగన్నాథచార్యులు కౌన్సిలర్ పని కుమారి రామిరెడ్డి కోట సూర్యప్రకాష్ రావు చిట్యాల అమర్నాథ్ రెడ్డి కంచర్ల అరవింద్ రెడ్డి పొనుగుపాటి అశోక్ కెవిఎన్ మూర్తి గుండా రమేష్ బిక్షం కిరణ్ అర్చకులు మురళీకృష్ణమాచార్యులు నరసింహచార్యులు భాస్కరాచార్యులు వంకాయల పద్మ భారతమ్మ చీదెళ్ళ గోపాల్ రావు సుశీల పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణగూడెంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని నారాయణ గూడెం గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు కోదాడ మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో 315మంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు ఆమె బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ, గ్రామ బీఆర్ఎస్ నాయకులు గడ్డం లింగయ్య, మాజీ సర్పంచ్, గోపిరెడ్డి జమ్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి వీ రారెడ్డి, నాగిరెడ్డి, అంజిరెడ్డి, చెన్నా రెడ్డి, లచ్చిరెడ్డి, రాంబాబు గౌడ్, వెంకన్న సైదిరెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు

- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికలు అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీ శ్రీ పార్వతీ సమేత శంబులింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ, మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ పోటీలో ప్రధమ బహుమతికి రూ.3016, మాజీ దేవాలయ కమిటీ చైర్మెన్ దేవి రెడ్డి నర్సిరెడ్డి ద్వితీయ బహుమతి రూ.2016 దేవాలయ కమిటీ చైర్మెన్ చురకంటి చంద్రారెడ్డి, తృతీయ బహుమతి మన గ్రోమోర్ సెంటర్, వీరమల్ల శ్రీను రూ.1016 గెలుపొందిన వారికి బహుమతిగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బహుమతుల దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ



కమిటీ చైర్మెన్ చురకంటి చంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి అంజయ్య, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ దేవి రెడ్డి నర్సిరెడ్డి ,దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య, కోశాధికారి విటల్ రెడ్డి మన గ్రోమోర్ సెంటర్ అకౌంట్స్ ఆఫీసర్ బాలకృష్ణ మేనేజర్ చిరంజీవి, గ్రామ పెద్దలు యాస ముత్తారెడ్డి దేవి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బత్తిని లక్ష్మయ్య బద్దం వెంకట్రెడ్డి బండపల్లి యాదగిరి మన గ్రోమోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మోటార్ సైకిళ్ల దొంగతనాల్లో నిందితుడు అరెస్ట్

- రెండు బైక్‌లు స్వాధీనం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలో మోటార్ సైకిళ్ల దొంగతనం కేసులో పోలీసులు కీలక ఆచూకీ పట్టుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా సోమవారం కీతవారిగూడెం గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తిని గుర్తించారు. సదరు వ్యక్తి, కీతవారిగూడెం గ్రామానికి చెందిన దండుగుల జాన్ (తండ్రి రాములు), తన వద్ద ఉన్న హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్ (TS 29D 3461)ను పక్కకు ఉంచి పారిపోవడానికి ప్రయత్నించాడు. పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా, జనవరి 7న గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలోని మీసేవ వద్ద ఒక బైక్ మరియు అదే రోజున కోదాడ పట్టణంలో మరో బైక్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు గరిడేపల్లి మరియు కోదాడ టౌన్ పరిధుల్లో నమోదైన రెండు కేసులలో దర్యాప్తు కొనసాగిస్తూ,రెండు దొంగతనాలు వెలుగులోకి తెచ్చారు. దొంగతనానికి గురైన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని,నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో గరిడేపల్లి పోలీసులు చూపించిన చొరవకు గ్రామస్థులు ప్రశంసలు కురిపిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు మరింత వేగవంతం చేస్తూ నిందితుడి సహచరులపై సమాచారం సేకరిస్తున్నారు. తాజాగా ఉన్న మోటార్ సైకిళ్ల దొంగతనాలను నిలువరించడంలో పోలీసులు విజయం సాధించారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-మద్దిరాల



క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందని ఎస్సై యం.వీరన్న అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మద్దిరాల యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ ఆటలలో గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు నెల్లూట్ల నవీన్,మల్లారపు ఉమేష్ వినోద్, ఉపేందర్, నటరాజ్(సుబ్బు) క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలు వెల్లివిరిసేలా సంక్రాతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని 4వ వార్డ్‌లో సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరిసే విధంగా సంక్రాంతి పండుగను మొదటి రోజు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ వార్డులో బంధువులు మహిళలు యువ కులతో పండుగ కోలాటం భజనలు భోగి మంటలతో నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు. మన పద్ధతులను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, పులిచింతల ప్రభాకర్ రెడ్డి, పోలిశెట్టి జనార్ధన్, గర్రె శ్రీనివాస్, మంచి కంటి పుల్లారావు, పాల్వాయి రాములు, మట్టపల్లి లక్ష్మీనారాయణ, ఓరుగంటి సందీప్, సంతోష్, కామిశెట్టి శేఖర్, జగదాదిత్య, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, పద్మావతి, కవిత, శాలిని, ఝాన్సీ, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నవ తెలంగాణ-గరిడేపల్లి



అనుమానస్పద స్థితిలో ఒక మహిళ మృతి చెందింది ఘటన మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల పట్టణంలోని శివాజీ నగర్‌కు చెందిన నందిపాటి శోభ గత రెండు నెలలుగా గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ గ్రామంలో నివాసం ఉంటోంది. 2011 సంవత్సరంలో సూర్యాపేటకు చెందిన రాజు అనే వ్యక్తితో వివాహం జరిగింది. అనంతరం కొంతకాలంగా భర్త రాజుకు దూరంగా ఉంటున్న శోభ ఎల్బీనగర్‌లో కూలి పని చేసుకుంటూ నివాసం ఉంటుంది. ఈ క్రమంలో శోభ తన ఉన్న ఇంటిలో అనుమానస్పద స్థితిలో చనిపోయి ఉన్న విషయాన్ని గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయంపై శోభ తండ్రి పిడమర్తి వెంకటయ్య తన కూతురు మృతిపై అనుమానాలు ఉన్నాయని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం శోభ కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు.

కనుమరుగవుతున్న ఆచారాలు

- గంగిరెద్దులు ఆడట్లేదు....హరిదాసులు పాడట్లేదు
- కనిపించని సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు

నవతెలంగాణ-సూర్యాపేట







ప్రస్తుత హైటెక్ యుగంలో దశాబ్దాల కిందటి ఆచారాలు రాను రాను కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. సాంస్కృతికంగా వస్తున్న పండుగల్లో అనేక మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో సంక్రాంతి పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. గతంతో పోలిస్తే ఇప్పుడు పండుగలు చేసుకోవడంలో అనేక విధాలుగా మార్పులొచ్చాయి. రెండు మూడు దశాబ్దాల కిందట సంక్రాంతికి పది, పదిహేను రోజులకు ముందే ఇండ్ల ఎదుట హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దులు వచ్చి సందడి చేసేవి. ఈ క్రమంలో రైతుల కుటుంబాలలో వర్షాకాలంలో పండిన పంటలు చేతికొచ్చి ఇంటికి చేరేవి. హరిదాసులకు, గంగిరెద్దుల వారికి కొంత దానం చేయడం ఆనవాయితీగా ఉండేది. అదేవిధంగా మూడు రోజులు పాటు సంక్రాంతి పండుగను జరుపుకునేవారు. ప్రస్తుతం ఇప్పుడు ఆ పండుగను ఒక్క రోజు చేసుకోవడమే కష్టంగా మారింది. కాగా ప్రభుత్వం మాత్రం పాఠశాలలు, కళాశాలలకు మినిమం వారం నుండి పది రోజుల వరకు సంక్రాంతి పండుగ సెలవులు ఇస్తోంది. ఈ క్రమంలో గతంలో ఎంత చలి ఉన్నా లెక్కచేయకుండా తెల్లవారుజామునే మహిళలు లేచి ఇంటి ముందు కల్లాపి చల్లి వివిధ రంగులతో ముగ్గులు వేసి అలకరించేవారు. అందులో గొబ్బెమ్మలను పెట్టేవారు. ఇప్పుడు అంతా యంత్రాలే చేస్తున్నాయి. చిన్న చిన్న పరికరాల్లో ముగ్గు పోసి తిప్పేస్తే రకరకాల ముగ్గులు వాకిళ్లలో దర్శనమిస్తున్నాయి. కరువు కాటలతో మారుతున్న జీవన సంస్కృతి దీనికి నిదర్శనమని చెప్పాలి. మనుషుల్లో వచ్చిన మార్పులు సంక్రాంతి పండుగ కళను తగ్గిస్తోందని చెప్పవచ్చు. సంవత్సరంలో మొదటవచ్చే పండుగ సంక్రాంతి. మొదటి రోజు ఈ నెల 13న భోగి, రెండో రోజు 14న మకర సంక్రాంతి, మూడో రోజు 15వ తేదీన కనుమలుగా చేసుకుంటారు. భోగి రోజు తెల్లవారుజామునే నిద్రలేచి.. ఆ ముందు రోజే సమకూర్చుకున్న పాత తట్టలు, బుట్టలు, చాట, పొరక ఇతర పనికిరాని వస్తువులను ఒక్కొక్కటిగా కూడళ్ల వద్దకు తీసుకొచ్చి భోగిమంటలు వేసేవారు. ఇక్కడ అంతా చుట్టూ చేరి చలి కాచుకుంటూ కబుర్లు చెప్పుకునే వారు. ప్రస్తుతం అలాంటి దృశ్యం అరకొరగా మారుతోంది. సాయంత్రం సమయాల్లో చిన్న పిల్లలకు జడలు వేయడం సంక్రాంతిలో భాగం. అలాగే గంగిరెద్దును ఆడించి రైతులను మెప్పించి బహుమతులను పొందుతారు. పిల్లలు గాలి పాటలు ఎగరవేస్తూ ఆనంద డోలికల్లో మునిగిపోతారు. ప్రతీ రోజు ఇంటి ముందు ఉదయం, సాయంత్రం రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి లక్ష్మికి రోజుకో తీరుగా స్వాగతం పలుకుతుంటారు. అంటే ఓ పక్క ఏరుకవా.. మరో పక్క 'డూడూ బసవన్న.. దొడ్డదొరండీ బసవన్న.. అయ్యగారికి.. అమ్మగారికీ దణ్ణం పెట్టు..' అంటూ ఇంటింటికీ బసవన్నల రాక.. 'శ్రీరమరమణ గోవిందో హరి' అంటే అంత గొంతెత్తి ఆలపించే హరిదాసుల సందడి.. ఇలా సంక్రాంతి పండుగంటే సర్వశోభాయమానం అనిపిస్తుంది. ఇదంతా గతమే.. ఇప్పుడు ఈ స్థాయిలో పండుగలు పెద్దగా కనిపించడం లేదు. అన్ని పండుగల్లో వస్తున్న ఆధునిక విష సంస్కృతి ప్రభావం ఈ పండుగలోనూ దర్శన మిస్తుంది. నాడు వాడే దారాలు, పతంగులు లేవు. అన్ని హైటెక్ పతంగులు, మాంజాలే.. వాటితో మంచి కంటే చెడే ఎక్కువ. అధిక పదునుతో ఉండే మంజాలతో పతంగులు ఎగుర వేయడం పిల్లల చేతులకూ ప్రమాదమే. నాడు మైదానాల్లో ఎగరేసే గాలిపటాలను ఇప్పుడు బంగ్లాలపై నుండి ఎగుర వేస్తుండడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయి. గొబ్బెమ్మలు లేవు.. రంగురంగుల ముత్యాల ముగ్గులు తగ్గిపోతున్నాయి. ఏదిఏమైనా ప్రతి ఒక్కరూ కూడా సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, ఆచారాలను పాటిస్తూ ఈ నాటి హైటెక్ యుగంలో వాటికి జీవం పోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పక తప్పదు.

నవతెలంగాణ
3
యాదాద్రి భువనగిరి
మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

పేపర్ బాయ్స్‌కు జర్కిన్ల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో రైస్‌మిల్ అసోసియేషన్‌లో సూర్యోదయంకు ముందే మేల్కొని పత్రికా రంగంలో తమ వంతు భాగంగా తమ బాధ్యతను నిర్వహించే పేపర్ బాయ్స్‌కు వారి సేవలను గుర్తించి చలి నుండి రక్షణగా వారికి జర్కిన్‌లను సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ భువనగిరి క్లబ్ అధ్యక్షులుగా బిజ్జాల మహేష్ కుమార్,డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, క్యాబినెట్ సెక్రెటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ చేయూత మహాదాత వెంపటి శబరినాధ్, ప్రధానకార్యదర్శి బచ్చురమేష్, పాలకుర్తి వేణుమాధవ్, రీజినల్ సెక్రెటరీ కొడిత్యాల నవీన్‌కుమార్,జోన్ చైర్మెన్ ఆకుల రమేష్ పాల్గొన్నారు.

మదర్‌డెయిరీ ఆస్తులు అమ్మితే ఊరుకునే ప్రసక్తే లేదు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మదర్‌డెయిరీ ఆస్తులు అమ్మితే ఊరుకునే ప్రసక్తే లేదని పాడి రైతు విభాగం, బీఆర్‌ఎస్ నాయకులు ఉప్పు కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నో ఏండ్లుగా రైతులు కష్టపడి చెమటూర్చి నష్టం జరిగినా సరే ప్రైవేట్ సంస్థలు ఎన్ని వచ్చినా వాటి వైపు చూడకుండా మదర్‌డెయిరీలోనే పాలు పోస్తూ సంస్థను కాపాడు కుంటున్నారని పేర్కొన్నారు.మదర్‌డెయిరీ కేంద్రాల్లో లీటర్‌కు రూ.40 పడుతున్నా ఇబ్బందులు పడి నష్టాలను భరించుకుంటూ,కష్టాలను ఓర్చు కుంటూ రైతులు మదర్‌డెయిరీని నమ్ముకున్నారని తెలిపారు.కొంతమంది తమ వ్యక్తిగత స్వార్థం కోసం నాడు నేడు అధికారంలో ఉన్న వాళ్ళని అడ్డం పెట్టుకొని సంస్థను మొత్తం నష్టం చేశారన్నారు..రైతులను సబ్సిడీపై ప్రోత్సాహకాలు ఇవ్వాలని, లీటర్‌కు 4 రూపాయల మద్దతుధరను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఒక్కో పాల కేంద్రాలలో కేంద్రానికి 5 లక్షల పైన అకౌంట్లలో డబ్బులు జమై ఉన్నప్పటికీ కూడా వాటన్నింటినీ కూడా డెయిరీ యాజమాన్యం వాడుకుంటుందన్నారు.

క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలని, క్రీడాప్రాంగాణాలలో అన్ని రకాల క్రీడలకు సంబంధించిన కిట్లను అందుబాటులో ఉంచాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం కోరారు. సోమవారం భువనగిరి పట్టణం అర్బన్ కాలనీలో సంక్రాంతి సందర్భంగా డీవైఎఫ్ఐ అర్బన్ కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను డీవైఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఎండి. సలీం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో యువత మానసికంగా, శారీరకంగ ధృడంగా అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు షేక్ హమీద్, జిల్లా నాయకులు షేక్ రియాజ్, సాజిద్, తరుణ్,శివ, సోహేల్, నేహాల్ పాల్గొన్నారు.

డా.మంద జగన్నాధంకు ఘననివాళులు



నవతెలంగాణ-భువనగిరి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మాజీ సభ్యులు డాక్టర్ ఎం.జగన్నాథంకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ వద్ద ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షులు దుబ్బరామకృష్ణ, బట్టు రామచంద్రయ్య, నాగారం అంజయ్య, బర్రె జహంగీర్, దుబ్బ రామకృష్ణ మాదిగ, బండారు రవివర్ధన.,సిర్పంగ శివలింగం సిర్పంగా సుభాష్, ఆనంపట్లకృష్ణ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలివ్వాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఎన్నికల వాగ్దానంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలిస్తానన్న ప్రభుత్వ హామీని జాబ్ కార్డులతో సంబంధం లేకుండా అందరికి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.పులిగిల్ల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి ఆంక్షలు లేకుండా వెంటనే రూ. 12వేలివ్వాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులతో లింక్ పెట్టకుండా భూమి లేని పేదలందరికి ఈ పథకాన్ని వర్తింప జేయా లన్నారు.లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు.వలసకార్మికులకు, కూలిపని చేసుకుని బతికే పేదలందర్ని అర్హులుగా ఎంపిక చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి భిక్షపతి,మండల ఉపాధ్యక్షులు వేములఅమరేందర్, నాయకులు వేములరాములు,ముత్తయ్య, టేల్బుర్కర్,నరేష్,సురేష్,బొడ్డు మధు,మౌనిక,లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని బహర్ పేట లో సంధ్య హాస్పిటల్ బయోమెల్ ప్రైవేట్ లిమిటెడ్-రాయల్ డైయాగ్నోస్టిక్స్ వారి సంయుక్త ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉచిత దంత,సాధారణ వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. డా.సాయి కిరణ్, డా.సుధీర్‌రెడ్డి సమాజానికి తమవంతు సహాయం చేయడం హర్షణీయమన్నారు.సూర్య యూత్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది రోగులను పరీక్షించి ఉచిత మందులను పంపిణి చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో సంధ్య హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తాల శ్రీనివాస్,బయోమెల్ ఎండి సిద్దులు,రాయల్ దయాగ్నోస్టిక్స్ షఫీ,రాకేష్,సంధ్య హాస్పిటల్ సిబ్బంది,బస్తి పెద్దలు,సూర్యయూత్ సభ్యులు పాల్గొన్నారు.



చేనేత కార్మికులను మోసం చేసిన సీఎం

- చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతికుమార్

నవతెలంగాణ-మోత్కూర్

సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన చేనేత అభయహస్తం పథకాలు గతంలో ఉన్న పథకాలను పేరు మార్చి కోతలు విధించారని చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతికుమార్ విమర్శించారు.సోమవారం మోత్కూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పథకాలలో కోత విధించి కొత్త పథకాలన్ని వక్రీకరించి చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయకుండా మొండిచేయి చూపారన్నారు.ఆరు దశాబ్దాల నుండి ఉన్న త్రిఫ్ట్ పథకంలో కార్మికుడి కూలీ నుండి రూ.6 పైసలు త్రిఫ్ట్ ఖాతాలో జమ చేసే వారన్నారు. కాలగమనంలో అది రూపాంతరం చెందిందన్నారు.గతంలో36 నెలలు ఉన్న చేనేతకు చేయూత పొదుపు పథకాన్ని ఆరునెలలుగా నిలిపివేసి నేడు 26 నెలలకు కుదించి కొత్తగా నేనే త్రిఫ్ట్‌పథకం ప్రవేశపెట్టినట్లు ప్రకటించి చేనేత కార్మికులను సీఎం మోసం చేశారన్నారు.ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ ప్రభుత్వాన్ని హైదరాబాద్ నడిఒడ్డున నిలదీస్తామని అన్నారు.

మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

నవతెలంగాణ-బీబీనగర్

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన నిర్భయ, దిశ చట్టాలను పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చూడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ వద్ద సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఎస్‌ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ అరుణ, శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ పొట్టయాదమ్మ, క్రియేటివ్ క్లస్టర్ కార్యదర్శి కందాడి దేవేందర్‌రెడ్డి, బండారు శ్రీరాములు, లోకదాస్ శ్రీధర్, బండారు భగత్, లోకదాస్ సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.





చేనేత అభయహస్తం పథకం కింద సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చేనేత అభయాసం పథకం కింద సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రకటించడం అర్షనీయమని చేనేత పవర్‌లూమ్ కార్మికులు తెలిపారు. ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమవారం పద్మశాలి చేనేత, పవర్‌లూమ్ కళాకారులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్, కొలనుపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు నోముల వాసుదేవ ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలిపారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్, చేనేత కార్మికులు, నరసింహులు, మల్లేశం, యాదగిరి, పుండరీకం, అంకం రాజయ్య, భోగ సత్యనారాయణ, నవీన్, బాలనర్సయ్య, బోడ సిద్దు, శంకర్, శేఖర్ , హనుమంతు, మాదురి లక్ష్మయ్య, నరేందర్, సతీష్ , ఆంజనేయులు, జనార్ధన్, సుధాకర్, నాగరాజు , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న నారీమణులు

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

మహిళలు అన్ని రంగాల్లోరూ రాణిస్తున్నారని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు.జిల్లా కేంద్రంలో ఆ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాహర్‌పేటలో అమరజీవి బట్టుపల్లి శ్రీనివాస్, ఉదయగిరి శ్రీనివాస్ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ పేద ప్రజల సమస్యలపై,రేషన్ కార్డుల కోసం, పెన్షన్లు, ఇంటి స్థలాలు కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు.ఉదయగిరి శ్రీనివాస్ ఐలూ నాయకునిగా అనేక సమస్యలపై పోరాటం చేశారన్నారు.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభను సామర్థ్యాలను ప్రదర్శిస్తూ ఉన్నతస్థానాలను చేరుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలంతా సంఘటితమై ఐక్యంగా పోరాడాలన్నారు. ముగ్గులపోటీ కార్యక్రమంలో మొదటి బహుమతి సాధించిన బండారు యాదమ్మ ద్వితీయ బహుమతి ఆడపు చందన, తృతీయ బహుమతి దండు రేవతి సాధించారన్నారు. న్యాయ నిర్ణేతలుగా ఉదయగిరి సుజాత,దండు ధనలక్ష్మి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వారాష్ట్ర కమిటీ సభ్యురాలు కల్లూరి



నాగమణి, ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు గంధమల్ల బాలమణి ,పట్టణ నాయకురాలు అంబటిలలిత, బాహర్ పేట కాలనీవాసులు జయశ్రీ, భావన, కల్పన, రామలక్ష్మి,రాణి, సంధ్య, నీరజ, సురభి, అనురాధ, ఆకాంక్ష, అభిజ్ఞ, దీక్షిత, హారిక,లలిత, పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఈనెల 25,26,27,28వ తేదీలలో సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి కోరారు. సోమవారం మండలంలోని శేరిగూడెం గ్రామంలో కడతాల భిక్షం అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పేద, మధ్యతరగతి, దళిత, గిరిజన యువజన రైతాంగ సమస్యలపై పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందన్నారు.భూ పోరాటాలు నడిపి పేదలకు భూములు పంపిణీ చేయించిన ఘనత పార్టీదేనన్నారు.పేదలకు ఇండ్లు,స్థలాల కోసం అర్హులందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్స్ కోసం పోరాటాలు చేసి ప్రభుత్వంచే ఇప్పించిన చరిత్ర ఉందన్నారు.శేరిగూడెం గ్రామంలో 60 ఏండ్ల కిందే పేదలకు భూములు, ఇండ్లు, స్థలాలు పంపిణీ చేయించిన ఘనత పార్టీకి ఉందన్నారు.గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిచేది కానీ ఆరు సంవత్సరాల నుంచి బస్సు రాకపోవటం వలన చదువుకుంటున్న విద్యార్థులు ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటున్న కూలీలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు.ఈ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని,ఇండ్లు లేని పేదలకు ఇండ్లు,రేషన్ కార్డులు,వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్‌లు,అర్హులైన వారు ఉన్నారని వారికి వెంటనే ఇండ్లు ఇళ్ల స్థలాలు పెన్షన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన్‌చారి,బద్దం మల్లారెడ్డి, ఆకుల మల్లారెడ్డి,రాచకొండ రాములు, వెలిమినేటి బస్మారెడ్డి,గుంటోజు వెంకటాచారి, గుంటోజు కృష్ణమాచారి, ఎలిమినేటి నర్సిరెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి,బద్దం నర్సిరెడ్డి,ముడుపు రాఘవరెడ్డి,దోనూరు నారాయణరెడ్డి,సింగం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ జై.జగన్ అన్నారు.సంక్రాంతిని పురస్కరించుకొని సోమవారం మండలంలోని గుజ్జ గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలల్లో విజేతలకు సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,గుజ్జ పీఏసీఎస్ చైర్మెన్ దొడ యాదిరెడ్డితో కలిసి ఎస్సై బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడారు.మహిళల్లో దాగున్న ప్రతిభను వెలికి తీయడానికి డీవైఎఫ్ఐ, మహిళా సంఘం,సీపీఐ(ఎం) చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఎలిజాల భిక్షం జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు పోటీలు నిర్వహిస్తూ బహుమతులు అందజేయడం హర్షనీయ మన్నారు.ముగ్గుల పోటీలో పాల్గొన్న 57 మంది మహిళలకు పాసిస్పేట్ బహుమతులు అందజేశారు.అత్యంత ప్రతిభ కనబరిచిన ముగ్గురికి మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా గుజ్జ గ్రామానికి చెందిన వివిధ ప్రభుత్వ శాఖలకు ఎంపిక కాబడిన ఎక్సైజ్ సీఐ విప్లవరెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శులు,పోలీస్ ఉద్యోగులు, పంచాయతీరాజ్, పలు శాఖలకు చెందిన ఉద్యోగులను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి చాడ నర్సింహ, రైతుసంఘం మండల కార్యదర్శి బొమ్మ గోనిశంకరయ్య,మాజీ ఉపసర్పంచ్ వెలిజాల గోపిక సుందరయ్య,కుకుడాల మంగమ్మ, వస్కుల పద్మ,వెలిజాల శ్రీనివాస్,శంకర్, బొమ్మ గోని వెంకన్న,పాపిరెడ్డి,అశోక్, ఎలమంద, తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ ప్రతుల దహనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో సోమవారం మోడీ ప్రభుత్వం యొక్క నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్, ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ కాపీలను రైల్వే గేట్ ఆవరణలో ఏఐకేఎంఎస్, తెలంగాణ రైతు కూలి సంఘాల ఆధ్వర్యంలో కాపీలను దహనం చేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి,రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి రాజయ్య,రైతుసంఘం రాష్ట్ర నాయకులు మంగ నరసింహులు,తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య మాట్లాడారు. మోడీ ప్రభుత్వ ప్రతిపాదన మొత్తం కార్పోరేట్ అనుకూల, రైతు వ్యతిరేక దుష్ట డిజైన్ అని స్పష్టం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి, రాజయ్య నర్సింహులు, ఉప్పలయ్య, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరిసహదేవ్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.సీత,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమయ్య, కె.అడవయ్య, చిరబోయిన రాజయ్య, బేజాడికుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సాదుల



శ్రీకాంత్,ఏఐకే ఎంఎస్ జిల్లా,డివిజన్ నాయకులు చిరబోయిన కొమురయ్య, మామిడాల బాలమల్లేష్, అంజిబాబు పాల్గొన్నారు.

ప్రజాసేవకే అంకితమైన ముద్దసానినర్సింహారెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

చిన్ననాటి నుండి ప్రజాసేవకె అంకితమైన వ్యక్తి ముద్దసాని నర్సింహారెడ్డి అని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మొగిలిపాకలో స్వర్గీయ ముద్దసాని నర్సింహారెడ్డి సంతాప సభలో ఆయన మాట్లాడారు.పేద ప్రజల అభివృద్ధి కోసం అనునిత్యం పరితపించిన వ్యక్తి నర్సింహారెడ్డి అన్నారు. ఆయన పేదల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన వ్యక్తి కొనియాడారు. నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మామిడి వెంకట్‌రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య,మర్రి మోహన్‌రెడ్డి,పాశం సత్తిరెడ్డి,మోగిలిపాక గోపాల్ , రాచకొండ కృష్ణ, జక్కుల శంకరయ్య,శ్రీలత రమేష్, జక్క నరసింహారెడ్డి, జడిగే నరసింహ, మచ్చ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ముస్కు మల్లారెడ్డి మృతి సీపీఐకు తీరని లోటు

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు ముస్కు మల్లారెడ్డి ఆదివారం అర్ధరాత్రి మరణించారు.మృతుని కుటుంబసభ్యులను ఆ పార్టీ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం పరామర్శించారు.మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పైళ్ల రాంరెడ్డి,మండల సహాయకార్యదర్శి ముస్కు పెంటారెడ్డి,కార్యవర్గ సభ్యులు బొడిగె సుదర్శన్, మంచాల రాధమ్మ, నాయకులు గంగాధరి రాజయ్య, బెల్లి లక్ష్మి నారాయణ, బెల్లి మల్లేశ్, ఆదిరెడ్డి,స్వామి,గంధమల్ల యాదయ్య, బండి జమ్మయ్య ఎరుకలి రాములు, బెల్లి కిష్టయ్య, ముస్కు సిద్దారెడ్డి,రాంరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ గోదారంగనాథ స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అనుబంధ దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలల్లో భాగంగా గోదారంగనాథ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా సోమవారం వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.వేడుకలకు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, దేవాలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు అందజేశారు.స్వామి వారికల్యాణ మహోత్సవం సందర్భంగా జంగారెడ్డిపల్లికి చెందిన బద్దం పుల్లారెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వాటికి అనంతరెడ్డి, నూతి రమేష్, ధర్మకర్తలు, వేదపండితులు, సిబ్బంది, భక్తులుతదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..

రామన్నపేట: శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదాదేవి ఆలయ కమిటీ ఆధ్వరంలో సోమవారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకటేష్, జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్, రామిణి రమేష్, కొమ్ము శేఖర్, కోటసుధాకర్, పల్లపు రవి, మాంద్ర నరేష్ (బుల్లెట్) పాల్గొన్నారు.

16న శోభనాద్రిపురం గ్రామానికి తమ్మినేని రాక

- సీపీఐ(ఎం) కార్యాలయాన్ని ప్రారంభించి, సుందరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్న వీరభద్రం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని శోభనాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి, సీపీఐ(ఎం)కార్యాలయాన్ని ప్రారంభించడానికి ఈనెల 16న ఆ పార్టీ రాష్ట్ర కార్య దర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతా రాములు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ రానున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు.పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి రానున్నారని తెలిపారు.మండల కేంద్రంలో ర్యాలీ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.వారి వెంట ఎండి రషీద్, కొమ్ము అంజయ్య, బి. వెంకట్, బింపాక ప్రశాంత్, రవికుమార్, ఎర్రనరేష్ తదితరులు ఉన్నారు.



మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి

అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేసి మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి పట్టణకేంద్రంలోని హనుమాన్‌వాడలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఎస్‌ఎఫ్ఐ ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతుల ప్రదానోత్సవ సభలో ఆయన మాట్లాడారు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నిర్భయ, దిశా చట్టాలను పకడ్బందీగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. గంటలో నిమిషానికి 12 మంది మహిళల మీద దాడులు, దౌర్జన్యాలు ,వేధింపులు జరుగుతున్నా, అనేకమంది గృహింసకు లోనవుతున్నా బయటకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు మారుతున్న మహిళలపై జరుగుతున్న హింస దాడులు ఆగడం లేదన్నారు.హైదరాబాద్ ఎస్‌ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ కో కన్వీనర్ కొలుపుల సహన మాట్లాడుతూ ప్రతి మహిళ, విద్యార్థులు రాజ్యాంగపరంగా మహిళలకు ఉన్న హక్కులను, చట్టాలను తెలుసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పట్టణ నాయకులు బర్ల వెంకటేశం, డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కమిటీ సభ్యులు ఆరే విజయ్, నాయకులు అజయ్, నిర్వాహకులు కొలుపుల శ్రీనిజ, నిఖిలేశ్వర్, నాగేశ్వరీ, సింధూజ, మహిళలు పాల్గొన్నారు.



లక్ష దప్పులు వేలగొంతుల సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోటకొండూరు

జనవరి 27 న జిల్లా కేంద్రంలో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు నల్ల చంద్రస్వామి మాదిగ, మందశంకర్ మాదిగ అంబేద్కర్ చౌరస్తాలో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను తెలంగాణరాష్ట్రంలో అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని, మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో మహా ప్రదర్శన ఫిబ్రవరి 7 న హైదారాబాద్ లో నిర్వహిస్తున్నారని, దీనికి ఇంటికి తాళం, సంకకు డప్పు వేసుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు అనంతరం దండోరా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచి అసువులు బాసిన మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్ల నరసింహ మాదిగ,కొల్లూరి స్వామి మాదిగ,ఆడేపు శ్రీనివాస్, కొంపల్లి పరశురామ్, మహిళా నాయకురాలు జయమ్మ చమర్, గంధమల్ల మధు, బొట్లమహేశ్,వంగపల్లి నరేష్, సురేష్, బీసీసంఘాల నుండి బుగ్గశ్రీను, బాల్దలింగం,భూమండ్ల బంగారి, మొగిలి మధు, మనోహర్ పాల్గొన్నారు.

మంద జగన్నాథం మృతి దళిత సమాజానికి తీరని లోటు

నవతెలంగాణ-చౌటుప్పల్

మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతి తెలంగాణ దళితసమాజానికి తీరని లోటని ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. సోమ వారం పట్టణ కేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహ దారిపై జగన్నాథం చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్, రామన్నపేట మండల అధ్యక్షులు నకిరేకంటి సతీశ్, నాయకులు చీమకండ్ల శ్రీనివాస్, ఎర్రగౌతమ్, గుడ్డేటి ప్రవీణ్, బర్రె సుధాకర్, మాచర్ల ప్రతీప్, ఎర్ర విఘ్నేశ్ పాల్గొన్నారు.



అనుచిత వ్యాఖ్యలు చేసినందునే బీఆర్‌ఎస్ కార్యాలయంపై దాడి

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ సమావేశం సోమవారం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిరేగు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందునే కార్యాలయంపై దాడి జరిగిందన్నారు.అదేవిధంగా బీఆర్‌ఎస్ గుట్ట అధ్యక్షులు ఆదివారం చేసిన వ్యాఖ్యలు కూడా అసభ్యకరంగా ఉన్నాయని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు భూమండ్ల బంగారి,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎరుకల గణేశ్, బుగ్గ పవన్, సందెపల్లి శ్రీనాథ్,భూమండ్ల శేఖర్, టౌన్ అధ్యక్షులు ఇప్ప మహేశ్, బుగ్గ మహేందర్, బాల్ద మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

వేల గొంతుల లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరగాలంటూ తలపెట్టిన వేల గొంతుల లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎండబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవత ప్రసాద్ కోరారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు, కార్య నిర్వహణ అధ్యక్షులు మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి గోపీనాథ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

జాతీయ అవార్డు గ్రహీత మనోహర్ కు సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్



హుస్సేన్ ఖాన్ సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ ఒడిస్సా బోండాస్ జరిగినటువంటి ఫొటోగ్రఫీలో జాతీయ అవార్డు గెలుచుకున్న నకిరేకల్ సీనియర్ ఫొటోగ్రాఫర్ గునుగుంట్ల మనోహర్‌ను సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనీ ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయనగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మాలే స్వరూప స్మారక అర్థం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, మహిళల హక్కుల సాధన కోసం పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మాల స్వరూప జ్ఞాపకార్థం గుర్రం వెంకట్‌రెడ్డి, మల్లు లక్ష్మి వారి చేతుల మీదుగా గెలుపొందిన విదేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ పోటీలలో మొదటి బహుమతి పగిలి శివాని, రెండో బహుమతి మానక శివాని, మూడో బహుమతి గుణగంటి మౌనిక, నాలుగో బహుమతి కొండ శిరీష గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం నారాయణ వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, మండల కార్యదర్శి చిట్లంక యాదగిరి, మహిళా సంఘం జిల్లా కోశాధికారి మేకన బోయిన సైదమ్మ, శాఖా కార్యదర్శులు నల్ల మేకల అంజయ్య, కామల్ల లింగయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు వెలగబోయిన మధు, ఎలుగూరి వీరయ్యగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళల్లో ఐక్యతాభావం పెంచేందుకే ముగ్గుల పోటీలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



మహిళల్లో ఐక్యతాభావం పెంచేందుకే ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 16వ వార్డులోని చెరుకుబావి ఏరియాలో ఐద్వా, డీవైఎఫ్ఐ మున్సిపల్‌కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగవల్లులు అలంకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహిళలు రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళలు ఒకప్పుడు వంటింటికే పరిమితమైనవారు నేడు అనేక రంగాల్లో ముందంజలో ఉంటున్నారని తెలిపారు. సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించినప్పుడే వారికి సరైన గౌరవం దక్కుతుందన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాట మాడుతు న్నాయన్నారు. యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం ముగ్గులపోటీల విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. మొదటి బహుమతి బొంగు బాలలక్ష్మీ గెలుపొందారు. పాల్గొన్న మహిళలందరికి బహుమతులు ప్రదానంచేశారు. ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యవర్గ సభ్యులు బత్తుల దాసు, డీవైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఎమ్‌డి.ఖయ్యుమ్‌పాషా, మహిళా సంఘం నాయకురాళ్లు బత్తుల జయమ్మ, దొడ్ల అండాలు, నాయకులు పంతంగి సోమరాజు, కొండె శ్రీశైలం, వీరమల్ల యాదయ్యగౌడ్, ఎమ్‌డి.బాబు, చొల్లేటి శ్రీనివాస్‌చారి, ఎల్లంకి సైదులుగౌడ్, బొంగు లింగస్వామిగౌడ్, వెన్నెల, మహిళలు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ,ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల కోసం ముగ్గుల పోటీలు,యువత కోసం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సోమవారం పాత గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో గ్రామంలోని మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఈ పోటీల్లో రంగురంగుల అందమైన,చక్కని ముగ్గులతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.అదేవిధంగా ఆది,సోమవారాల్లో హైస్కూల్ ఆవరణలో రెండురోజుల పాటు వాలీబాల్‌పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లోని విజేతలకు సోమవారం బహుమతులను ఎస్సై అందజేశారు. ముగ్గుల పోటీల విజేతలకు ఎంఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్, మాజీ ఎంపీటీసీ మర్రి వసంతనర్సిరెడ్డి, వాలీబాల్ విజేతలకు మాజీ ఉప సర్పంచ్ వర్కల చంద్రశేఖర్ బహుమతులను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మర్రి వసంత, మాజీ ఉప సర్పంచ్ వర్కల చంద్రశేఖర్, సీనియర్ నేతలు దొంతగాని పెద్దులు, పిట్ట రాములు, ఏ.గాలయ్య, కొత్త శ్రీకాంత్, ఎస్.లాలయ్య, జీ.అంజయ్య, పి.యాదయ్య, కే. జయమ్మ, యాదవరెడ్డి, డి. అమరేందర్, గాజుల మహేష్, సాయికిరణ్, పి.రామచంద్ర, నడికుడి నర్సింహా, జోకు మహేష్, సుక్క స్వామి, జి. లింగస్వామి, ఎమ్. జంగారెడ్డి, పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టడంలో విఫలం

- ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి

నవతెలంగాణ-మోతె



మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పాలకులు చట్టాలు ఉన్న అమలుపరచడంలో వైపల్యాం చెందారన్నారు. ఈ సందర్భంగా గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి బహుమతి దాతలు కీలుకానీ లక్ష్మణ్, వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి, ముషీరాబాద్ జోన్ కమిటీ సభ్యులు అక్కినపల్లి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్, చర్లపల్లి మల్లయ్య కాంగ్రెస్ నాయకులు సత్తిబాబు వ్యవసాయ కార్మిక సంఘం కూలిల జిల్లా కన్వీనర్దంపాల స్వరాజ్యం, ఐద్వా మండల నాయకురాలు ములకూరు మణెమ్మ, ఐద్వా నాయకురాలు మట్టి పెల్లి నీలమ్మ బోడ పట్ల హుస్సేన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ వినయ్ పాల్గొన్నారు.

బసవన్న ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

భోగి, సంక్రాతి పండుగను పురస్కరించుకొని తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు బసవన్న ఆశీర్వాదం తీసుకొని తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలందరూ భోగి సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని 1203 కోట్లతో అభివృద్ధి చేసుకోగలిగామని, ఇంకా ముందు ముందు నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా సంపూర్ణ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, రేవంత్ రెడ్డి సహకారంతోపాటు ప్రజలందరి ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నాయకులు సుంకర జనార్ధన్, ఎల్సోజు నరేష్, ధరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్, కందుకూరి లక్ష్మయ్య, ఫతేపురం సుధాకర్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భోగి మంటల్లో చెడు ఆహుతై మంచి ఉదయించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట

అందరి చేడు ఆలోచనలు భోగిమంటల్లో బూడిదై సరికొత్త ఆలోచనలు, అభివృద్ధితో ముందుకు సాగాలని మాజీమంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విద్యానగర్ చౌరస్తాలో భోగి మంటల కాంతుల మధ్య జరిగిన కార్యక్రమంలో ఆయన కోలాటం వేస్తూ ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు.మార్పు మార్పు అనుకుంటా ఏడాదంతా పేర్లు మార్చడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన గడిచిపోయిందని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పాలకులకు కనువిప్పు కలగాలన్నారు. కేసీఆర్‌లాంటి అభివృద్ధి ఆలోచనలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రావాలని కోరారు.పాడిపంటలు సమృద్ధిగా పండి తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కేసీఆర్ పాలనలో గత పది సంవత్సరాలు బ్రహ్మాండంగా అభివృద్ధి పదంలో ముందుందని పేర్కొన్నారు.సంవత్సరం కాలంగా రేవంత్ పాలన మంచి ఫలితాలు పొందడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పాలకుల చెడు ఆలోచనలు భోగి మంటల్లో కాలిపోయి మంచి ఆలోచనలతో మార్పు రావాలని కోరారు.అదేవిధంగా ప్రజల కష్టాలు తొలగించి.. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి: డివైఎఫ్ఐ

నవతెలంగాణ-మునుగోడు



యువతీ యువకులు క్రీడల్లో రాణించాలని మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు. సోమవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి తో కలిసి క్రీడలను ప్రారంభించారు , ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువకులలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి డివైఎఫ్ఐ మంచి ప్రయత్నం చేస్తుందని కొనియాడారు. క్రీడల వల్ల యువకులలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, కులమత బేధాలు లేకుండా యువకులందరూ క్రీడల్లో పాల్గొనాలని యువతకు సూచించారు.డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటున్న యువతీ యువకులకు స్వాగతం తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను కోట్ల రూపాయల ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిందని, అట్టి మైదానాలలో క్రీడా సామాగ్రి లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు పగిళ్ల మధు, వరికుప్పల ముత్యాలు, నారబోయిన నరసింహ, బొందు అంజయ్య, అయితగోని యాదయ్య, పగిళ్ల పరమేష్, పగిళ్ల యాదయ్య, బొందు ముత్యాలు, కట్ట మారయ్య, డివైఎఫ్ఐ నాయకులు కట్ట ఆంజనేయులు, కట్ట లింగస్వామి, కట్ట వెంకన్నవనం సంపత్,కుక్కల బాలస్వామి , కుక్కల మహేష్, చేకూరి ప్రేమ్ సాగర్, కుక్కల కార్తీక్, పగిళ్ల సాయి తేజ,బయ్యా మహేష్, భయ్య సురేష్, సింగపంగా నరేష్, దినేష్, బొందు రాజు, మాదరగొని కిషోర్, అరవింద్ రెడ్డి, మరియు క్రీడాకారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మునగాల



పల్లెల్లో ప్రజలందరూ ఐక్యంగా ఉంటూ తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ పిలు పునిచ్చారు. సోమవారం నరసింహులగూడెంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులగూడెం అమరవీరుల జ్ఞాపకార్థం ముద్రించిన 2025నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విజేతలకు బహుమతి అందించి మాట్లాడారు. సెల్‌ఫోన్, టీవీలువచ్చి గ్రామాలలో సోషల్ మీడియా ద్వారా ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టి స్తూన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి తరుణంలో గ్రామీణ ప్రాంతాల్లో పండుగల సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం కోసం ఇలాంటి ముగ్గులు పోటీలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటా గోపి, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు సోమపంగు నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి నరసింహులగూడెం గ్రామానికి చెందిన క్లాస్ 1 సివిల్ కాంట్రాక్టర్ కుంచం నరసయ్య, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, సీపీఐ(ఎం) గ్రామ కమిటీ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి, శాఖా కార్యదర్శులు మారం వెంకటరెడ్డి, బొంత స్వరూప, నందిపాటి శేఖర్, మొగిలిచెర్ల సీతారాములు, సీపీఐ(ఎం) గ్రామ నాయకులు పిడమర్తి అబ్రహం,ఉయ్యాల కొండయ్య పాల్గొన్నారు.

తిమ్మాపురంలో భోగి మంటలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బీఎస్.తిమ్మాపురం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోగి మంటలు వేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల నాగరాజు, ఎడ్ల కొండల్ రెడ్డి, నకిరేకంటి జనార్ధన్, వళ్ళందస్ పరమేష్ పిన్నం ఉప్పలయ్య, రావుల శ్రీను, దొంకేన ఉమేష్, రావుల రాజశేఖర్ , విగ్నేష్, మహిపాల్, నరేష్, రాజు, సాయి శివ పాల్గొన్నారు.

గ్రామీణస్థాయి క్రీడలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణస్థాయి క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారులను ఎంపిక చేసి ఉన్నతస్థాయి క్రీడలకు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు.సోమవారం వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాల సందర్భంగా వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించి వారు మాట్లాడారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేరుకు గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి కనీసం క్రీడా సామగ్రిని అట్టి మైదానాలలో ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రూ.కోట్లు క్రీడామైదానాల పేరుతో ఖర్చుచేసి గ్రామీణస్థాయి యువతకు ఉపయోగం లేకుండా పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగిస్వామి, కొమ్మిడి లక్ష్మారెడ్డి, జక్క వెంకట్‌రెడ్డి, కళ్లెం సుదర్శన్‌రెడ్డి, వాకిటి వెంకట్‌రెడ్డి, బుగ్గ చంద్రమౌళి, మారబోయిన నర్సింహ,పైళ్ల రవీందర్‌రెడ్డి, కొలను రాంరెడ్డి, బండారి ఎల్లయ్య, సతీష్,మధు, రవి, వినోద్, జైపాల్, జ్యోతిబసు, ఉదయ్, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్‌లో పార్కింగ్ స్థలాలను పరిశీలించిన సీఐ

నవతెలంగాణ-పాలకీడు



ఈనెల 24 నుండి ప్రారంభం కానున్న జాన్ పహాడ్ దర్గా ఉర్సు, ఉత్సవాల ప్రదేశాన్ని స్థానిక సీఐ చరమంద రాజు పరిశీలించారు. దర్గా వద్ద నేరేడుచర్ల నుండి జాన్ పహాడ్ దర్గా రోడ్డు, మరియు దామచర్ల నుండి జాన్ పహాడ్ దర్గా వరకు వాహనాలు వచ్చే మార్గంలో పార్కింగ్ ఏరియాను పరిశీలించి, స్థలాలు ఇచ్చే రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా దర్గాకు వచ్చే భక్తులకు సౌకర్యం కల్పించడానికి అందరూ సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాలకవీడు ఎస్ ఐ కే లక్ష్మీ నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్, వక్స్ బోర్డ్ ఇన్స్పెక్టర్ మహమూద్, దర్గా ముజావరి సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

కొంపెల్లిలో ఘనంగా భోగి వేడుకలు

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కొంపెల్లి గ్రామంలో భోగి వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ వేదిరే విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ భోగి మంటల వెచ్చని వెలుగులు గ్రామంలోని కుటుంబంలో ఆనందాలు విరజిల్లి సుఖ సంతోషాలను నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య, వీరమల్ల అశోక్, జీడిమెట్ల దశరథ బోయపర్తి మహేష్, జీడిమెట్ల శ్రీను ,జీడిమెట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో భోగి మంటలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయభూమి వెంచర్‌లో సోమవారం మార్నింగ్ వాకింగ్‌బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోగి మంటలను మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం వెలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ బోగి, సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. బోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్‌వాకింగ్ అధ్యక్షులు వెల్తూరి జంగయ్య, పొట్టప్రవీణ్, చింతలతిరుమల్‌రెడ్డి, తాడూరిపరమేష్, ఉష్కాగుల వెంకటేశ్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, మొగుదాల రమేష్, నాగరాజుగౌడ్, జక్కర్తి శేఖర్, ఉడుగు రమేశ్, చెవగోని మహేశ్, ఆనంద్‌రెడ్డి, జటంగి రవి, సత్తిరెడ్డి, బ్రహ్మయ్య, బత్తుల వికాస్ పాల్గొన్నారు.

ప్రజాసంఘాలే సీపీఐ(ఎం) పట్టుగొమ్మలు

- సీఐటీయు జిల్లాకోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రజాసంఘాలే పార్టీకి పటుగొమ్మలని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో నిర్వహించిన పార్టీ ప్రజాసంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.సమస్యలు పరిస్కారం కావాలంటే విస్తృతమైన ప్రజాబావుల్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రజా సంఘాల విస్తృతం వల్లే పార్టీ బలపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జెనిగల నర్సింహా,మండల కమిటీ సభ్యులు గుండు జంగయ్య,శాఖ కార్యదర్శులు గంగాదేవి భిక్షపతి,గుండు లింగస్వామి,పార్టీ సభ్యులు గుండు వెంకటయ్య,సుర్వివెంకటేష్,చిర్రగోనిమారయ్య,జెనిగల యాదయ్య,సుర్వి రామాంజయ్య,ఉప్పలపల్లి సైదులు, దోనూరు విదాందతు,వేదాంతు పాల్గొన్నారు.

గాజుల సుకన్య శ్రీనివాస్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన నకిరేకల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్‌ను వారి నివాసంలో 4వ వార్డు కాంగ్రెస్ నాయకులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగికార్ పరమేష్, చెంచల యాదగిరి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు బండగొర్ల సుజాత, ఏషబోయిన కొమరయ్య, అప్పం సతీష్ కుమార్, కేశనబోయిన రాము, ఏషబోయిన యాదయ్య,బద్దుల మల్లేశం, జిట్టబోయిన సైదులు,కర్రె లింగయ్య, సిరికొండ లింగయ్య, సుజాత, శివ పాల్గొన్నారు.

చైన్నైకి క్రికెట్‌లో సెలక్షన్‌గా నియమితులైన సాయిరాం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని వెంకంబావితండాకు చెందిన కొర్ర సాయిరాం క్రికెట్‌సౌత్ జోన్ చైన్నైకి నిమితులయ్యారు.సోమవారం స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మెన్ రాపర్తి సురేష్‌గౌడ్ సాయిరాంను సన్మానించారు.రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. యువకులు క్రీడలపై దృష్టి సారించి వెలుగులోకి రావాలని కోరారు.ఎంతోమంది క్రీడాకారులు వారి ప్రతిభను బయటికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద యువకేంద్రంఅధ్యక్షులు రాపర్తి వెంకటేష్‌గౌడ్,నీళ్ల లింగస్వామి,సురపల్లి వెంకటేష్,నీల్ల శ్రీధర్,దోర్నాల శ్రీను,రాసాల యాదయ్య,పాలకుర్ల యాదయ్య,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం,కార్యదర్శి ఎడ్ల సత్తయ్య,రాసాల వెంకటేష్,పాశం రాములు,తండా వెంకటేష్,విరమల్ల వెంకటేష్,ఉప్పల శ్రీను,బుగ్గ రాములు, దూసరి శ్రీను,పేరా రమేష్,చిలివేరు శంకర్,నీళ్ల నాగరాజు,రాపర్తి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మన సంప్రదాయాలలో సంక్రాంతి ఒక గొప్ప పండగ

నవతెలంగాణ-రామన్నపేట



భారతదేశం ఒక గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం ప్రతి పండగ ప్రకృతితో, మానవ మనుగడతో ముడిపడి ఉంటుంది. మన తెలుగు సంప్రదాయాలలో సంక్రాంతి ఒక గొప్ప పండుగ అని ట్రైనింగ్ ఎస్ ఐ మౌనిక, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ, మహిళా సంఘం, పిఎన్ఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో వారికి ఈ సందర్భంగా వారు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మన తెలుగు సంప్రదాయాల్లో సంక్రాంతి పండుగ చాలా గొప్ప పండుగ అని వారున్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు ప్రతి ఇంటి ముందు వాకిలి రంగురంగుల ముగ్గులతో నిండిపోయి శోభాయమానంగా కనిపిస్తాయని వారన్నారు. ముగ్గులు మహిళల్లో సృజనాత్మకతను పెంపొందింప చేస్తాయని, ముగ్గుల పోటీలు స్నేహభావాన్ని పెంపొందించుకోవడానికి ఎంతో దోహదపడుతుందని వారన్నారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి బుడ్డి రేఖ, రెండవ బహుమతి తన్నీరు మహేశ్వరి, మూడవ బహుమతి ఎస్ కృష్ణవేణి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, ఎండి రెహాన్, నాయకులు గొలుసుల ప్రసాద్, సిపిఐ (ఏం) పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్, పాల్వంచ లక్ష్మి, మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, గొరిగి సోములు, రాసాల రమేష్, నకిరేకంటి సురేష్, మేడి పృధ్విరాజ్, అప్పం సంతోష్, పల్లె సత్యం, కుందూరి వెంకటేశం, తరిగొప్పుల వెంకటరెడ్డి, అప్పాజీ, లక్ష్మణ్, పిట్టల పద్మ, మునికుంట్ల రాణి, బోళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకిలో...

మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం క్రీడా, ముగ్గుల పోటీలు నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ పాల్గొని బహుమతులు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు, యువకులు క్రీడల్లో ఉత్సాహభరితంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. యువకులు సెల్ ఫోన్ లకు, మత్తు పదార్థాలకు బానిసలుగా కాకుండా క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి డివైఎఫ్ఐ అధ్యక్షులు కార్యదర్శి కర్రె సంతోష్, కన్నబోయిన రాజలింగం, ఆవనగంటి నాగేష్, తాటిపాముల మహేష్, తాటిపాముల నవీన్, ఆవనగంటి హరీష్, అవనగంటి లింగస్వామి, ఎర్రోళ్ల నరసింహ, చిన్నోజు వినయ్ చారి, చెన్ని స్వామి, తాటిపాముల ఉదయ్, తదితరులు ఉన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

శ్రీరామ్ ఉషాకు చెందిన ప్లాట్ డాక్యుమెంట్ నెం.405/2008 మరియు వారి కూతురు సుష్మకు చెందిన ప్లాట్ డాక్యుమెంట్ నెం.1548/2015 గలవి కవరును బైకు ముందు పెట్టుకొని కోర్టు ఎదురుగా నుండి ఇంటికెళ్లగా పడిపోయినవి. దొరికినవారు ఇంటి నెం. 1-4-83/4, ప్రగతినగర్, భువనగిరి, సెల్: 9848061471కు తెలియజేయగలరు.

నూతన ఉద్యోగులను సన్మానించిన సీపీఐ(ఎం) గ్రామ శాఖ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గ్రామ యువకులను సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యాలయంలో కంకాల రాజు, సిల్వేరు సురేష్, ఆవనగంటి ప్రగతి, అంబటి రజని లను ఘనంగా సత్కరించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కృషి చేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చునని సిపిఐ (ఎం) పార్టీ నాయకులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, అంబటి మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మండల కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, మాజీ సర్పంచ్ మిర్యాల భాస్కర్, రాపోలు ప్రభాకర్, కునూరు వెంకటేశం, దోమల నరసింహ, కంకాల శేఖర్, నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-కోదాడటౌన్

సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని 34వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గంధం యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టి మహిళలు అందరికీ బహుమతులు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో 34 వార్డ్ కౌన్సిలర్ గంధం యాదగిరి, రాష్ట్ర నాయకులు మహబూబ్ జానీ, ఎర్నేని బాబు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, ఏపూరి రాజు, చింతాబాబు మాదిగ, కాంపాటి శ్రీను, గుండె పంగు రమేష్, సోమపొంగు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు అని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సవాలతో సంక్రాంతి, కనుమ పండుగలు జరుపుకోవాలని, రైతులు పచ్చని పాడి పంటలతో, ధాన్య రాశులతో తులతూగాలని, కోరారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ ప్రజలందరూ, రైతులు పచ్చని పైరులతో పాడిపంటలతో, తులతూగారని నియోజకవర్గాన్ని దాన్య బాండాగారంగా తీర్చిదిద్ది వ్యవసాయాన్ని ఒక పండుగలా చేశామని గుర్తు చేశారు. ప్రజలందరూ ఆ శివుని ఆశీర్వాదంతో, బసవయ్య హరిదాసు దీవెనలతో ఎటువంటి కష్టాలు లేకుండా సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలని ఆకాంక్షించారు.

నాలుగు పథకాలకు గ్రామ సభ ద్వారా ఎంపిక



- ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు
- రైతు భరోసాకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9 లక్షలా 8 వేలా 810 మంది రైతులు
- ఇందిరమ్మ ఆత్మీయభరోసా కు భూమిలేని ఉపాధికూలీలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు 9 లక్షలా 2వేలా 899 దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామసభలు కీలకంగా మారనున్నాయి. 2024 సంవత్సరంలో కాంగ్రెస్ ఎన్నికల్లో వచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయడానికి ప్రామాణికం గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు

ఉమ్మడి నల్లగొండ జిల్లా అయినా నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాలలో 19 మున్సిపాలిటీలో నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, చండూరు, చిట్యాల, దేవరకొండ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీ సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ,హుజూర్‌నగర్ నేరేడుచర్ల ,తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి. భువనగిరి యాదాద్రి జిల్లాలో యాదగిరిగుట్ట, భువనగిరి చౌటుప్పల్, పోచంపల్లి మోత్కూర్, ఆలేరు, తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి.

1751 గ్రామపంచాయతీలలో..

ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా 1751 గ్రామపంచాయతీలో ఇందులో నల్లగొండ జిల్లాలో 33 మండలాల్లో 855, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 475 గ్రామపంచాయతీ,లు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 17 మండలాలలో 421 గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించనున్నారు.రైతు భరోసాకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9 లక్షలా 8 వేలా 810 మంది రైతులు సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా ఈనెల 26 నుంచి ఎకరానికి 6000 చొప్పున రెండు విడతలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో. 23 లక్షలా 73 వేలా674 ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9 లక్షలా 8 వేలా 810 మంది రైతులు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ 33. మండలాలు 421878 మంది రైతులు, 882192 సాగు విస్తీర్ణం,సూర్యాపేట 23 మండలాలు,330326 మంది రైతులు, 7,26482 సాగు విస్తీర్ణం, భువనగిరి యాదాద్రి 17 మండలాల్లో 157206 మంది రైతులు, 665000 విస్తీర్ణం సాగవుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి.



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి రూ.12,000 రెండు విడతలుగా ఇచ్చే విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సిద్ధం చేస్తున్నారు.ఉపాధిహామీ చట్టంలో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఈచట్టంలో జాబ్‌కార్డు కలిగి ఉండి 20 రోజులు పని చేసిన భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేసేందుకు అర్హులను గుర్తించే విధంగా గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

నూతన రేషన్ కార్డులు, జారీ కోసం లబ్ధిదారుల ఎంపిక

గత పదేండ్ల కాలంలో రేషన్ కార్డులు, బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయకుండా జాప్యం చేసిన తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడిన సంవత్సరకాలంలో ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభ ద్వారా అర్హులను గుర్తించే విధంగా అధికారులు సిద్ధమవుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థికసహాయం అందించే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి కసరత్తు మొదలుపెట్టింది. ప్రజాపాలన ద్వారా దరఖాస్తు పెట్టుకున్న క్షేత్రస్థాయిలో ఇప్పటికే సర్వే నిర్వహించారు.ఈ పరిశీలనలో మొదటగా భూమి ఉండి నిరుపేదలుగా ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చేందుకు గ్రామసభ ద్వారా ఎంపిక చేయడానికి అధికారులు సంసిద్ధులవుతున్నారు.పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలచొప్పున ఆర్థికసహాయం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కు 9 లక్షల 2వేల 899 దరఖాస్తులు ఇన్స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా లబ్దిదారుల గుర్తింపు కొనసాగించారు

నల్గొండ జిల్లాలో మొత్తం 4,31,831

నల్గొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3 లక్షలా 60 వేలా205 మంది దరఖాస్తు చేశారు.పట్టణ ప్రాంతంలో 71626, మొత్తం 4,31,831 మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నారు.

సూర్యాపేట జిల్లాలో మొత్తం 3.09.068

ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం, సూర్యాపేట జిల్లాలోని రూరల్ ప్రాంతం నుండి 2.50.684, సూర్యాపేట అర్బన్ ప్రాంతం నుండి 58.378 జిల్లాలో మొత్తం 3.09.068 లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

భువనగిరి జిల్లాలో లక్షా62 వేల దరఖాస్తులు

భువనగిరి యాదాద్రి జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఆరు మున్సిపాలిటీలలో, 17 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షా 62,000 మంది దరఖాస్తు చేసుకున్నారు.

పాడి రైతులకు.. పశుగ్రాసం కొరత

- యంత్రాలతో కోతలు.. వరిగడ్డికి కొరత
- ఆకాశన్నంటుతున్న గడ్డి ధరలు



నవతెలంగాణ-మునగాల

పాడి రైతులు పశుగ్రాసం కష్టాలను ఎదుర్కొంటున్నారు. వరి గడ్డి దొరక్క తిప్పలు పడుతున్నారు. యంత్రాలతో వరి కోతలు కోయటంతో గడ్డి కొరత తీవ్రమైంది. నూర్పిడి అయిన ఏ మాగాణిలో చూసినా గడ్డి ఆచూకి లభించటం లేదని రైతులు వాపోతున్నారు. పొలం పొలం తిరిగినా గడ్డి జాడలు దొరకలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదో ఒక చోట గడ్డి వుందని తెల్సినా పాడి రైతులు పోటి పడుతున్నారు. దీంతో గడ్డి ధరలు ఆకాశానంటుతున్నాయి. గతంలో గడ్డి మోపు ధర రూ.20. నుంచి రూ.30గా వుండేది. అది రాను రాను రూ.60 వరకు పెరిగింది. ప్రస్తుతం గడ్డి కట్ట ధర రూ.80 ఇంకా ఆపైనే ధర పలుకుతోందని రైతులు బాధపడుతున్నారు. రైతాంగం దాదాపుగా నూటికి నూరు శాతం పంటలను యంత్రాలతోనే కోయిస్తున్నారు. దీంతో గడ్డి అధిక శాతం భూమి పాలౌతుంది. గతంలో కూలీల చేత కొడవళ్ళతో పొలాలు కోసిన సమయంలో గడ్డి పుష్కలంగా దొరికేది. అప్పుడు పాడి రైతులకు గడ్డికి కొరత వుండేది కాదు. ప్రస్తుతం భూ ఆసాములు కూడా గేదెల పెంపకం మరిచారు. గడ్డి అవసరం లేదని బావించిన రైతులు ఇక ఇష్టానుసారంగా మిషన్లతో కోతలు కోయిస్తున్నారు. దీంతో నూటికి యాభై శాతానికి పైగానే గడ్డి దుబారా అవుతోంది. ఎకరం గడ్డి పోగు చేసుకున్నా పాతిక మోపుల గడ్డి కూడా లభించటం లేదంటున్నారు. గడ్డి కొరత మరింత తీవ్రం కావటంతో గేదెల పెంపకం భారంగా మారిందని పలువురు పాడి రైతులు తెలుపుతున్నారు. ఒక గేదె రోజుకు కనీసం మోపుకు పైగానే గడ్డి తింటుంది. దొడ్లో నాలుగు గేదెలుంటే రోజుకు నాలుగు మోపుల గడ్డి కావాలి. అంటే నెలకు 120 మోపులు ఏడాదికి 1440 మోపుల గడ్డి మోపులు అవసరం అవుతాయి. వేసవి కాలంలో గేదెలను అడికి విడిచి పెడితే గడ్డి అవసరం కొంత తగ్గుతుంది. ఎది ఏమైనా నాలుగు గేదెలు సాదాలంటే రైతు కనీసం ఏడాదికి వెయ్యి మోపుల వరకు గడ్డి వాము పోగు వెయ్యాల్సి వుంటుంది. ఇంత గడ్డిని కొనుగోలు చేయాలంటే సుమారు 60నుంచి 70 వేలు పాడి రైతులు ఖర్చు చేయవల్సివస్తుంది. పెట్టుబడులు భారం కావటంతో పశుపోషణ గిట్టుబాటు కావటం లేదని రైతులు పెర్కొంటున్నారు. పాలు అమ్మితే సరైన ధరలు రావటం లేదని మొత్తుకుంటున్నారు. లీటరు రూ.60 మంచి పాలు అయితే 80 రూపాయలు వస్తాయని తెలుపుతున్నారు. పాలకు సరైన గిట్టుబాటు ధరలు రావటం లేదని అనేక గ్రామాల్లోని రైతులు పాడి గేదెల పోషణకు దూరమవుతున్నారు. ఫలితంగా అనేక గ్రామాల్లో గేదెల పెంపంకం బాగా తగ్గిపోయింది. దీంతో అనేక పల్లెల్లో పాల కొరత మరింత తీవ్రమైంది. ప్రభుత్వం పాలకు గిట్టుబాటు ధరలు అందించాలని పాడి రైతులు కోరుతున్నారు.



గడ్డి కొరత అధికమైంది: మచ్చ జానయ్య (పాడి రైతు-మునగాల)

రైతులు యంత్రాలతో వరి పంటలు కోయించటంతో గడ్డి కొరత ఏర్పడింది. వానాకాలం యాసంగి సీజన్‌లో కూడా గేదెలకు గడ్డి దొరకటం లేదు. ఎక్కడైనా గడ్డి దొరికినా ధర మండి పోతుంది. పాలకు గిట్టుబాటు ధరలు రావటం లేదు. ప్రభుత్వం పాడి రైతులను ఆదుకోవాలి.

సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రసిద్ధి సంక్రాంతి పండుగ అని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక ఎంవిఎన్ భవన్ ముందు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి వారు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరినీ ఏకతాటి మీదికి తీసుకొచ్చి వారికి ముగ్గుల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఈ పండుగ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. మహిళలు రంగు,రంగుల ముగ్గులతో సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ముగ్గులు వేశారని పేర్కొన్నారు. మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు జరపాలని పిలుపునిచ్చారు. మహిళలను మరింత ప్రోత్సహించేందుకు అనేక సంవత్సరాలుగా సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తెలుగు రాష్ట్ర ప్రజలు ఈ సంక్రాంతి పండుగను అత్యంత ఉత్సాహంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి, టిపిటిఎల్ఎఫ్ జిల్లా కార్యదర్శి జే నరసింహారావు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల రజిత, ఐద్వా జిల్లా కోశాధికారి మేకనబోయిన సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి రంగనాథ స్వాముల కల్యాణం



నవతెలంగాణ-అర్వపల్లి

ధనుర్మాసంలో ప్రతి ఏటా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథ స్వామి ల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా అలంకరించి స్వామి అమ్మ వాళ్ళ కళ్యాణోత్సవం ను వేదమంత్రాల మధ్య కల్యాణోత్సవం నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి రంగనాథ స్వామి రూపంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని గోదాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణోత్సవం లో భాగంగా కళాకారులచే స్వామివారి కల్యాణోత్సవంలో నిర్వహించారు. కళ్యాణోత్సవంలో కార్యక్రమంలో భాగంగా గోదాదేవి రంగనాథ స్వాములకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కళ్యాణోత్సవాన్ని అధిక సంఖ్యలో భక్తులు మధ్య స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఆలయ గ్రామస్తుల నడుమ ఘనంగా నిర్వహించారు ఆలయంలో పాల్గొన్న కళాకారులను శాలువాలతో సన్మానించి ప్రత్యేక షీలను అందజేశారు . ఈ కార్యక్రమంలో గుడిపల్లి మధుకర్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి భైరబోయిన మహారాజు జీడి వీరస్వామి కుంట్ల సురేందర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు. భక్తులు గ్రామ ప్రజలు ఆలయ ఏఇ వో శ్రీనివాస్ రావు. ఆలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు చార్యులు, అరవపల్లి పవనాచార్యులు, రాజు పాల్గొన్నారు.

భువనగిరిలో వేడెక్కిన రాజకీయం

- కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్
- యువజన కాంగ్రెస్ దాడితో మారనున్న సమీకరణాలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి నియోజకవర్గంలో రాజకీయాలు ఇప్పటివరకు విమర్శ, ప్రతి విమర్శ వరకు వెళ్లగా ఈనెల 11వ తేదీన బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంపై యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు దాడి చేసి, ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఘటనతో భువనగిరిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని దుర్భాషలాడడంతో యువజన కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం, వారిని వెంటనే విడుదల చేయడం, దాడి చేసిన వారిని విడుదల చేశారు.దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్ ఎదురుగా మెరుపుధర్నా చేయడంతో భువనగిరిలో రాజకీయంగా టెన్షన్ నెలకొంది.ఇప్పటివరకు బీఆర్ఎస్ అధికార పార్టీని కేవలం విమర్శించడానికి పరిమితం కాక ప్రస్తుతం దాడి జరగడంతో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టు రాజకీయం చర్చ జిల్లావ్యాప్తంగా జరుగుతుంది.ఆలేరు నియోజకవర్గంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య వర్సెస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి ఆరోపణలు, ప్రతి ఆరోపణలు జరుగుతుండగా బీఆర్ఎస్ కార్యాలయంపై పార్టీని రాష్ట్రవ్యాప్తంగా భువనగిరి జరుగుతున్న సమీకరణాలు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయచర్చకు దారితీసింది.స్తబ్దతగా ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు దాడి జరగడంతో రెట్టింపు ఉత్సాహంతో ధర్నాను విజయవంతం చేశారు.

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్....

జిల్లా కార్యాలయంపై దాడిని నిరసిస్తూ ఆదివారం జిల్లాకేంద్రంలో మహా ధర్నాకు పిలుపునివ్వగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి అశ్వద్ధామాలతో పోలీస్ విభాగంలోని అన్ని శాఖలను సమన్వయం చేస్తూ పెద్దఎత్తున బందోబస్తు ను ఏర్పాటు చేశారు.మహాధర్నాను నీరుగార్చే ప్రయత్నం చేసింది. కానీ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



హౌస్ అరెస్టు కాకుండా మెరుపు ధర్నా చేసి, ప్రభుత్వ ఎత్తులను చిత్తు చేశారు.ఆయనతో పాటుగా రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కంచర్ల రామకృష్ణారెడ్డి మహాధర్నా నేపథ్యంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన అరెస్టులు మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగాయి. మహాధర్నాను అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేసినప్పటికీ, బీఆర్ఎస్ అంతే పట్టుదలతో ధర్నా చేయడం ఒకరకంగా ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ అంతస్థాయిలో రియాక్ట్ కావడం రాష్ట్ర స్థాయిలో భువనగిరి నియోజకవర్గం రాజకీయాలు మారుమోగాయి.ఒకప్పుడు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇద్దరూ బెంగళూరులో ఫ్రెండ్స్ అనేవారు. కానీ ప్రస్తుతం సీను మారింది. భువనగిరిలో రాజకీయం రాష్ట్రస్థాయిలో ఒక చర్చతో పాటు ఆయా పార్టీలకు సవాల్ విసిరేలా కార్యక్రమాలు కొనసాగాయి.కాంగ్రెస్ భూకబ్జాలు చేస్తుందని, రౌడీలను,గూండాలను ప్రోత్సహిస్తుందని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విమర్శించారు. నయీమ్ అనుచరులు,బినామిలు బీఆర్ఎస్‌లోనే ఉన్నారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ప్రతి విమర్శ చేశారు.

యువజన కాంగ్రెస్ దాడితో మారిన రాజకీయ సమీకరణాలు...

భారత రాష్ట్ర సమితి చేసే కార్యక్రమాలు ఇప్పుడు వరకు నవమాత్రంగానే కొనసాగాయి. కానీ దాడి నేపథ్యంలో మహాధర్న పిలుపును బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేశాయన్న చర్చ కొనసాగుతుంది.పోలీసులు హౌస్ అరెస్టులు నిర్బంధాలు చేసినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు ధర్నా విజయవంతం కావడంతో రాజకీయ సమీకరణాలు మారినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు స్థానికసంస్థలలో ఎన్నికలలో పోటీ చేయడానికి ఆసక్తి చూపని బీఆర్ఎస్ లీడర్లు ప్రస్తుతం పోటీ చేయడానికి ముందువరుసలో ఉన్నారన్న చర్చ జరుగుతుంది.స్థానిక సమరంలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ రాజకీయాలు మరింత రసవతరంగా మారనున్నట్లు గ్రామాలలో సంక్రాంతి సందడి నెలకొంది. ప్రభుత్వానికి సంబంధించి ఎమ్మెల్యే అధికారిక కార్యక్రమాలు నిర్వహించినప్పుడు ప్రజల పక్షాన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ హామీలను ఎండగడుతూ నిరసన వ్యక్తం చేయాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చర్చ కొనసాగుతుంది.



సమాజ మార్పు కోసం మహిళలు పోరాటాల్లోకి రావాలి

- రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

సమాజ మార్పు కోసం మహిళలు పోరాటాల్లోకి రావాలని రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల పిలుపునిచ్చారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని 19, 20 వార్డులలో ఐద్వా, రైతు సంఘం మహిళా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంటింటికి పరిమితమైన మహిళలు నేడు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ప్రతి మహిళా ప్రశ్నించినప్పుడే సమాజం పురోగతి చెందుతుందని పేర్కొన్నారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే సమాజంలో వారికి సరైన గౌరవం దక్కుతుందన్నారు. పాలక ప్రభుత్వాలు మహిళ సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, నాయకులు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, గింజల లక్ష్మీ, గురిజా స్వరూప, పన్నాల శశికళ, ఒంటెపాక జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో దౌర్జన్యాలు, అక్రమ కేసులు

- పోలీసుల అలసత్వంతోనే శాంతిభద్రతలకు భంగం
- ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్యూడల్ వ్యవస్థ తిరిగి వస్తున్నదని, కాంగ్రెస్ పాలనలో ఈ రాష్ట్రంలో దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగాయని ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత విమర్శించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.రెండు రోజుల కింద బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంపై కాంగ్రెస్ గూండాల దాడి చూస్తుంటే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. నియంత పోకడలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భాష, వ్యవహార శైలిని ప్రజలు ఈసడించుకుంటున్నారని తెలిపారు.వాటిని కాంగ్రెస్ కార్యకర్తలు అనుకరిస్తున్నారని విమర్శించారు. కార్యాలయంపై దాడిని ఖండిస్తూ శాంతియుతంగా నిరసన తెలుపాలనుకుంటే రాచకొండ పరిధిలోని సుమారు 6000 మంది పోలీసుల చేత అరెస్టులు నిర్బంధాలను చేశారన్నారు. కాంగ్రెస్ గూండాల్లారా ఈ రాష్ట్రంలో 70 లక్షల మంది నికార్సైన కారకర్తలు బీఆర్ఎస్‌కు ఉన్నారని,వారిని మేము ఉసిగొలిపితే కాంగ్రెస్ వాళ్ళు పొట్టు పొట్టు అవుతారని



హెచ్చరించారు కాంగ్రెస్ గూండాలు తప్పు చేస్తే సరిదిద్దాల్సిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మళ్లీమళ్లీ చేస్తారని చెప్పడం ఆలోచనరహితమన్నారు వారికి కనీస బుద్ధి ఉండాలని ఎమ్మెల్యేకు ప్రజలు పట్టం కట్టారని ఈ ప్రాంతాన్ని శాంతియుతంగా ఉంచే బాధ్యత కూడా అతనిపై ఉందన్నారు. రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్ మాట్లాడుతూ మేము ప్రభుత్వాన్ని విమర్శిస్తే లేక ఏదైనా వ్యాఖ్యలు చేస్తే వారి కార్యాలయంలో ఉండి వాటిని ఖండించాలి తప్ప భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యాన్ని విఘాతం కలిగించడమేనన్నారు కాంగ్రెస్ అంటేనే అహింసా సిద్ధాంతమని, అలాంటి అహింస ను మేము పాటిస్తుంటే కాంగ్రెస్ వారు గూండాల్లా వ్యవహరిస్తున్నారని తెలిపారు.పోలీస్ వాహనంలో కాంగ్రెస్ గుండాలను కూర్చోబెట్టుకొని ఇంటర్వ్యూలు ఇప్పియడం ఎలా అర్థం చేసుకోవాలన్నారు.నిందితుల మాటలను సుమోటుగా స్వీకరించి కేసులు నమోదు చేయాలన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకపోవడంతో ఆవేశంగా వివరాలు చెబుతూ మందలించే విధంగా మాట్లాడినట్టు తెలిపారు. 20 ఏండ్లు క్రమశిక్షణ గల కార్యకర్తగా కమ్యూనిస్టు పార్టీలో పని చేశానన్నారు. తనకు తన తండ్రి 26 ఎకరాల భూమిని ఇస్తే ప్రజలకు సేవ చేయడంలో నిమగ్నమైతే ప్రస్తుతం 13 ఎకరాల భూమి ఉందన్నారు.తన రాజకీయ జీవితం గురించి మాట్లాడే నైతికహక్కు కూడా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి లేదన్నారు. కార్యాలయం పై దాడి చేసిన వ్యక్తులకు బీర్లు, బిర్యాని అందజేసిన సంస్కృతి ఎమ్మెల్యేదని విమర్శించారు. పలు అంశాలపై పాలక ప్రతిపక్షాల మధ్య విభేదాలు ఉంటాయని వారు పరస్పరం విమర్శలు చేసుకుంటూ చర్చల ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి కృషి చేయాలి తప్ప రెచ్చగొట్టే విధంగా ఎమ్మెల్యే వ్యవరిస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డి పాటు తనను హత్య చేయడానికి వచ్చారని, వారి మీద హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని తెలిపారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా కాకుండా చట్టానికి లోబడి రాజ్యాంగపరంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు జనగాంపాండు, రచ్చ శ్రీనివాస్, పెంట నితీష్, పాల్గొన్నారు.

దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం

నవ తెలంగాణ చివ్వెంల

తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతరైన సూర్యాపేట జిల్లాలోని దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి జాతర ధర్మకర్తల మండలి సభ్యులుగా ఏడుగురిని నియమించినట్లు దేవాదాయ శాఖ జిల్లా కమిషనర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులుగా పోలెబోయిన నర్సయ్య యాదవ్, కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య, పోలేబోయిన నరేష్ పిల్లే సభ్యులుగా ఎన్నికయ్యారు.

ధనుర్మాస వేడుకల్లో శ్రీ గోదారంగనాథుల కల్యాణ వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ధనుర్మాస వేడుకల్లో భాగంగా రైల్వేకాలనీ శ్రీసాయిదత్త ఆశ్రమం అష్టలక్ష్మీ మందిరంలో సోమవారం కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోదారంగనాదుల విగ్రహాలను పూలతో అలంకరించి ఊరేగింపు చేపట్టారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. అనంతరం రేగట్టి విక్రమ్ సుకన్య దంపతులు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, శ్రీనివాస్‌బాబు, విక్రమ్, వర్ధ, నీత, భవాని, కల్యాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంబరాలు

నవతెలంగాణ-కేతేపల్లి

కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం సంక్రాంతి పండుగలో భోగి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు యువతులు తమ ఇంటి ముందట రంగురంగుల అలంకరణలతో అందంగా ముగ్గులు వేశారు. మండలంలోని ఇనుపాముల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ పూజారి వావిలాల వేణు శర్మ ఆధ్వర్యంలో భోగిమంటలు వేశారు. భీమారం గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల అందజేశారు. పల్లెల్లో ప్రతి నివాసం ముందట దర్వాజాల గుమ్మాల వద్ద ఇరువైపులా ఆవుపేడతో తయారుచేసిన గొబ్బెమ్మలను పెట్టి వాటిలో నవధాన్యాలు పిండి కొమ్ములు, పచ్చికగరిక పెట్టి పూజలు చేశారు.

భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సోమవారం భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను వారి నివాసంలో కాంగ్రెస్ నార్కట్‌పల్లి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మెన్ బెల్లి వెంకటేశ్వర్లు, నార్కెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జేర్రిపోతుల భరత్ పాల్గొనారు.

వాజిద్‌అలీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి బీఆర్ఎస్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. వాజిద్ అలీ జన్మదిన వేడుకల్లో సోమవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నడింపల్లి నరేష్, మహేష్, ఆటో జాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ స్పాన్సర్

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న క్రికెట్ ప్రీమియం టోర్నమెంట్‌లో ఒకటో వార్డ్‌కి చెందిన క్రికెట్ క్రీడాకారులకు బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ టీ షర్టులు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని ఆటలలో రాణించాలని, చండూరు క్రికెట్ క్రీడాకారులు నైపుణ్యంతో ఆడుతూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో పేరు ప్రఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ఎల్లవేళలా అన్ని విధాలుగా తోడ్పడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్‌వార్డ్ క్రికెట్ క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

స్నేహితునికి సన్మాన కార్యక్రమం

నవతెలంగాన-చిట్యాల

చిట్యాలకు చెందిన శ్రీ అనంతలక్ష్మి స్కూల్ పూర్వ విద్యార్ది రేగు పాండు ప్రభుత్వ ఉద్యోగం పొందాడు. చిట్యాలలో సోమవారం పూర్వవిద్యార్థులు పాండుకు సన్మాన కార్యక్రమం నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.భవిష్యత్‌లో ఉ న్నత పదవులనలంకరించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు రేగొండ వేణుమాధవ్, మేకల సురేష్, సిలివేరు లింగస్వామి, నూనె రామకృష్ణ, పాల రమేష్, గంజి నర్సింహ, ఎండి ఖలీం, నూనె రవికాంత్, బాదం శ్రీను, పల్లెమోని నాగేందర్, రావుల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేతెపల్లి

కేతపల్లి మండలంలోని కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ బచ్చు జానకిరాములు తల్లి బచ్చునర్సమ్మ వయసు 93 ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె మృతదేహంపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ దాసరి సునీత, నాయకులు బంటు మహేందర్, కొండ సైదులు పాల్గొన్నారు.

దైద రవీందర్ ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కల్యాణమహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా భోగి పండుగ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో మండలంలోని పలు గ్రామాలలో భోగి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పౌర్ణమి, భోగి పండుగ రోజు రావడంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమేశ్వరాలయంలో భక్తులతో కిటకిటలాడింది. శ్రీ వీరనారాయణ స్వామి ఆలయంలో ఆలయ ప్రధానఅర్చకులు శ్రీ పాండురంగ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కల్యాణం చేశారు. శ్రీ గోదాదేవి,లక్ష్మీదేవి సాయిత రంగనాయక ఆలయంలో అర్చకులు మంగళగిరి శేషగిరి వరదరాజులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. లక్ష్మి, గోదాదేవి కల్యాణం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తూర్పు గూడెం శివాలయం , శర్బనాపురం శివాలయాన్ని భక్తులు దర్శించుకుని స్వామివారికి అభిషేకం నిర్వహించారు. మహిళలు ఇలా ఇండ్ల ముందు రంగురంగులతో వివిధ ఆకృతులలో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి వాకిళ్లను అందంగా ముస్తాబు చేశారు. గజనణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె కల్యాణ్, ఉపేందర్,పి.ఉపేందర్,పత్తి సత్తిష్, పత్తి ఆదర్శ్, ఎం. మహేష్, జె. క్రాంతి, పుప్పాలఆంజనేయులు,శంకరయ్య, జుకంటి సంపత్,బన్నీ,ఆకులవిష్ణు, సాత్విక్, కిషోర్,మహేష్, వినీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎం :భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా మండలకేంద్రంలో సోమవారం శివాజీ, నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలకు కుర్చీ, రసాకసి యువకులకు కబడ్డీ, వాలీబాల్, క్యారమ్స్ క్రీడలను యువజన సంఘాలు ప్రారంభించాయి.పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి సాయిసేవ సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ దాతల సహకారంతో ముగ్గులపోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు.ముగ్గుల పోటీల్లో కోరే హరీష్ పాల్గొని చత్రపతి శివాజీ చిత్రాన్ని వేసినందుకు హరీష్ కు ప్రత్యేక బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతి కంఠం శంతన్ రాజు ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళి పిఎసిఎస్ సీఈవో యాస కిరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సిపిఎం డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి అఖిలపక్ష నాయకులు కోరే బిక్షపతి,యాస ఇంద్రారెడ్డి, పంజాల వెంకటయ్య, యువజన సభ్యులు వినయ్, అనిల్, శ్రీనివాస చారి, రాజు, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని ఫక్కిర్ గూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.పోటీలో సుమారు 66 మంది మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.అందులో మొదటి బహుమతి అన్యపు స్వాతి, ద్వితీయ బహుమతి బోయిని రాధా, తృతీయ బహుమతి కల్పన, దక్కించుకున్నారు.చీరల గీత కార్మిక సంఘం అధ్యక్షులు మల్లెబోయిన కిష్టయ్య,మాజీ సర్పంచ్ మెడబోయిన గణేష్, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బోయిని నరసింహ,తక్కల్ల బాల్‌రెడ్డి,తాళ్ల మహేష్,గంగదేవికుమార్, మెడబోయిన మల్లేష్ ప్రభాకర్,మల్లబోయిన రాజు, కొలిపాక వెంకటేష్ ,గంగాదేవి మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి ,జోగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో ప్రజలందరికి ప్రశాంతతను, ఆనందాన్ని, విజయాన్ని అందించాలని కోరుకుంటూ నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ తరుపున జిల్లా ఎస్పి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఎవరు కూడా ఇతరులకు హాని కలిగించకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని అన్నారు.

ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందనీ,దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే వారు ప్రమాదాల చోటు చేసుకోకుండా జాగ్రత్తగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఎవరు కూడా రహదారుల వెంట వాహనాలు నిలపరాదని తెలిపారు. అలాగే సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపుతూ మెడలో నుండి ఆభరణాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, విలువైన వస్తువులు ఆభరణాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని కోరారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో పరుశరాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆలేరు మండలపరిధిలో అన్ని గ్రామాలలో అర్హులైన నిరుపేదలు ఇంటి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పేదలకు ఇంటిస్థలాలు, అర్హులైన పేదలకు పింఛన్లు,రేషన్ కార్డులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు,విద్యార్థులకు ఉపాధి కోసం ఎస్సీ కార్పొరేషన్ కింద లోన్స్, బీసీ కార్పొరేషన్ కిందలోన్స్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టెడ్డు ఆంజనేయులు, పోతు ప్రవీణ్, గుండె లక్ష్మి, బొడ్డు ఆంజనేయులు, గుండె మల్లయ్య, జహంగీర్‌బీ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మహిళలు

నవతెలంగాణ-మోత్కూరు

శ్రీ మోత్కూర్ పెద్దమ్మ తల్లి17 వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ముదిరాజ్ కులదైవమైన పెద్దమ్మకు గంగమ్మ తల్లికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.ఈకార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు మన్నె భీమయ్య ,ఉపాధ్యక్షులు మొలకల రమేష్, కార్యదర్శి కోమటి మత్స్యగిరి ముదిరాజ్,యూత్‌విభాగం కోమటి జనార్ధన్,బుంగపట్ల మచ్చగిరి, బండారు చిరంజీవి, కోమటి అజయ్‌కుమార్,బొల్లపల్లి వీంష్ తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు.. తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-రామన్నపేట

అందులో ముగ్గురు ఉన్నారు. వేగంగా వచ్చిన కారు మూలమలుపు వద్ద అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లి కారు ఫల్టీ కొట్టింది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కక్కిరేణి గ్రామం నుండిల ఇస్కిల్లా గ్రామం మీదుగా చిట్యాలకు ముగ్గురు ఉన్న కారు వెళ్తూ ఇస్కిల్ల గ్రామ చెరువు కట్ట వద్ద మూలమలుపును గమనించకుండా వేగంగా వచ్చి అదుపుతప్పి పొలాల్లోకి తీసుకెళ్లి కారు పల్టీ కొట్టింది. కారు డోరు అద్దాలు తీసి ఉండడంతో ముగ్గురు వ్యక్తులు అందులో నుండి సురక్షితంగా బయటపడ్డారు. చుట్టుపక్కల వారు గమనించి సంఘటన స్థలానికి చేరుకొని సహాయ సహకారాలు అందించారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

పిల్లలమర్రి శివాలయాలను సందర్శించిన నటుడు

నవ తెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి చారిత్రక శివాలయాలను తెలుగు సినిమా నటుడు, కమెడియన్ యరమల శ్రీనివాస రెడ్డి సోమవారం సాయంత్రం సందర్శించారు. అయన ప్రత్యేక పూజలు చేసి, అనంతరం శివాలయాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు.